
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 06, జనవరి 2025 16 పేజీలు





## డ్రైవర్లకు కంటి చూపు మెరుగ్గా ఉండాలి

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

చిట్యాల రూరల్, జనవరి 05, ప్రభాతవార్త

డ్రైవర్లకు కంటి చూపు మెరుగ్గా ఉండాలని, ఆ వాహనంలోని అందరి ప్రాణాలు తన చేతుల్లోనే ఉంటాయని, వాహనదారులు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని

2 లో..

# బిడ్డల భవిష్యత్తే.. రాష్ట్ర భవిష్యత్

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**బీబీనగర్ జనవరి 5, ప్రభాతవార్త:** బిడ్డల భవిష్యత్తే తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాదు నుండి వరంగల్ కు వెళ్తూ మార్గమధ్యంలోని యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న మెనూ, కాస్మటిక్ చార్జీల వివరాలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి మార్కర్ మాట్లాడుతూ బిడ్డల భవిష్యత్తు తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు అని రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే మన బిడ్డలు బాగుండాలని వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని తెలిపారు.

డైట్ చార్జీలు పెంచక ముందు పెంచిన తర్వాత మెనులో వచ్చిన మార్పులు నాణ్యత పాటిస్తున్నారా లేదా శుభ్రత ఎలా ఉంది అన్ని విశేషాలు అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ తరగతి గదులను స్వయంగా తిరిగి పరిశీలించారు. విద్యార్థినిలకు అందుతున్న వైద్య సహాయం వారి ఆరోగ్య వివరాలకు సంబంధించిన రిజిస్టర్ ను పరిశీలించారు. బోధన బోధనేతర సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



2 లో..



# విస్తరణ దిశగా.. అడుగులు

- నూతనంగా ఆవిర్భవించనున్న మరో 17 సొసైటీలు
- అధికారిక ఉత్తర్వులను వెలువరించేందుకు ప్రభుత్వం నిర్ణయం

భువనగిరి, ప్రభాతవార్త :

సాగు విస్తీర్ణం, రైతుల సంఖ్యకు అనుగుణంగా జిల్లాలో సహకార పరిపతి కేంద్రాలను పెంచేందుకు ప్రభుత్వం సుముఖతత వ్యక్తం చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 17 మండలాల్లో ప్రస్తుతం 21 సొసైటీలు ఉండగా ... మరో 17 సహకార సంఘాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం జిల్లా అధికారులను నుంచి ప్రతిపాదనలను సేకరించినట్లు తెలిసింది. వాస్తవంగా యాదాద్రి జిల్లా పరిధిలో నూతనంగా

2 లో..








2 లో..

# సమ్మెలో.. హమాలీలు

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

సమస్యలు పరిష్కరించాలని, అధికారులు ఇచ్చిన హామీ అమలు చేయాలని, ప్రభుత్వం పెంచిన కూలీ రేట్లు అమలు చేయకపోవడం అన్యాయం అంటూ హమాలీలు సమ్మె బాట పట్టారు. నాలుగు రోజులుగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎం ఎల్ ఎస్ పాయింట్ల వద్ద హమాలీలు నిరసన దీక్షలు చేస్తున్నారు. ఎగుమతి దిగుమతి చార్జీలను ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెంచాల్సి ఉంటుంది. పెంచుతామని ఇచ్చిన హామీ అమలు చేయకపోవడంతో ఆందోళనకు దిగాల్సి వచ్చిందని

- పెంచిన కూలి రేట్ల అమలుకు డిమాండ్
- నిలిచిన బియ్యం సరఫరా
- నాలుగవ రోజుకు చేరిన సమ్మె
- ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద దీక్షలు

## బిడ్డల భవిష్యత్తే తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు:

### (మొదటి పేజీ తరువాయి..)

సంక్షేమ వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థుల డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందితేనే వారు శారీరకంగా మానసికంగా బలంగా ఎదుగుతారని అన్నారు. ఎదిగే సమయంలో కావలసిన పోషకాలు అందిస్తేనే మెదడు చురుకుగా పనిచేసి టీచర్లు బోధించే పాటలను పూర్తిస్థాయిలో అర్థం చేసుకుంటారని వివరించారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచినట్లు తెలిపారు. పెంచిన చార్జీల మేరకు హాస్టల్లో మెనూ అందిస్తున్నారా లేదా అనే విషయాలను నెలలో ఒకసారి హాస్టల్లో పర్యటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు యావత్ క్యాబినెట్ నిర్ణయించిందని తెలిపారు. అందులో భాగంగా తాను బీబీనగర్ హాస్టల్ సందర్శించినట్లు తెలిపారు. క్యాబినెట్ సహచరులు మొదలు ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు తరచూ రెసిడెన్షియల్ పాఠశాలలు సంక్షేమ వసతి గృహాలను సందర్శించి అందుతున్న సౌకర్యాలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. గురుకులాల బాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని తెలిపారు. విద్యార్థులపై పెట్టేది పెట్టుబడి అని దానిని ఖర్చుగా చూడవద్దని అన్నారు. గురుకులాల్లో చదివిన ఎందరో ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో విద్యా ప్రమాణాలు పెంచుతామని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలలో సంపూర్ణ విశ్వాసం కల్పించాలని ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చిందని అంటూ దానికి అనుగుణంగా విద్యా వ్యవస్థను సమూల ప్రక్షాళన చేసి విద్యా ప్రమాణాలు పెంచాలన్న గుణ సంకల్పంతో ముందుకు పోతున్నామన్నారు. డైట్ కాస్మోటిక్ మౌలిక వస్తువులకు గత ప్రభుత్వం సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు తమ ప్రజా ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం వరంగల్ జాతీయ రహదారిపై టోల్ ప్లాజా వద్ద చిరు వ్యాపారులను పలకరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, డీసీపీ రాజేష్ చంద్ర,అదనపు కలెక్టర్లు గంగాధర్, వీరారెడ్డి, ఆర్డిఓ కృష్ణారెడ్డి, తహసిల్దార్ శ్రీధర్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రెహమాన్ అవేస్ చిస్తి, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మాజీ జెడ్పిటిసి సంధి గారి బసవయ్య, నాయకులు గడ్డం బాల్ రెడ్డి, పంజాల పెంటయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమ శివ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలను నిఖిల్ రెడ్డి, దండెం ప్రభాకర్, బెండ ప్రవీణ్, నారగోడు మహేష్ గౌడ్, కాసుల రఘునందన్ గౌడ్, ఎండి మోయిన్, తుమ్మల నరసింహారెడ్డి, కాసుల అజయ్ కుమార్. దూడల మధు గౌడ్ ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## విస్తరణ దిశగా పడుతున్న అడుగులు

### (మొదటి పేజీ తరువాయి..)

అడ్డగూడూరు, మోటకొండూర్ మండలాలు ఆవిర్భవించారు. అడ్డగూడూరు మండలంలో 18 గ్రామపంచాయతీలు ఉన్నప్పటికి ప్రాథమిక సహకార పరపతి కేంద్రాలు లేకపోవడంతో నూతనంగా ఏర్పాటు చేసే ప్రక్రియలో నిమగ్నమయ్యారు. ప్రస్తుతం జిల్లా పరిధిలోని యాదగిరిగుట్ట మండలంలో యాదగిరిగుట్ట, వంగపల్లి సొసైటీలు ఉండగా ... వలిగొండ మండలంలో ఆరూర్, వలిగొండ, భువనగిరి మండలంలో చందుపట్ల భువనగిరి, పోచంపల్లి మండలంలో జూలూరుపోచంపల్లి పీఏసీఎస్లు కొనసాగుతుండగా మిగిలిన 17 మండలాల్లో ఒకే ఒక్క సొసైటీతో ప్రస్తుతం పీఏసీఎస్‌లు కొనసాగుతున్నాయి. దీంతో సహకార సంఘాల పరిధిలో ఉన్న రైతులకు మెరుగైన సేవలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భావించిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రతి మండలంలో రెండు సహకార కేంద్రాలను ఏర్పాటు చేసే ప్రక్రియకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా వలిగొండ మండలంలో వర్కట్‌పల్లి, భువనగిరి మండలంలో బొల్లెపల్లి, మోటకొండూర్ మండలంలో మోటకొండూర్ మండల కేంద్రం, రాజాపేట మండలంలో బొందుగుల, తుర్కపల్లి మండలం పరిధిలో మాధాపుర్, బొమ్మలరామారం మండలంలో మర్యాల, బీబీ నగర్ మండలంలో వెంకిర్యాల, పోచంపల్లి మండలంలో జుబ్లక్‌పల్లి, రామన్నపేట మండలంలో ఇంద్రపాలనగర్, ఆత్మకూరు(ఎం) మండలంలో కూరెళ్ల, గుండాల మండలంలోని సుద్దాల, సంస్థాన్‌నారాయణపురం మండలంలో గుజ్జ, అడ్డగూడూరు మండలంలో చౌళ్ళరామారం, చౌటుప్పల్ మండలంలో ఎస్.లింగోటం, ఆలేరు మండలంలో కొళ్నూరు, మోత్కూరు మండలంలో దాచారం గ్రామాల కేంద్రంగా నూతన సహకార కేంద్రాలను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం ప్రతిపాదనలు సేకరిస్తున్నట్లు సమాచారం. నల్గొండ జిల్లాలో ప్రస్తుతం ఉన్న సహకార సంఘాలకు అదనంగా మరో 26 సహకార సంఘాలను ఏర్పాటు చేసేలా స్థానిక అధికార యంత్రాంగం రాష్ట్ర ఆర్సీఎస్ కమీషనర్‌కు ప్రతిపాదనలు పంపించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా యాదాద్రి జిల్లాలోని మోత్కూరుమండలంలో గతంలో రెండు సొసైటీలు ఉండగా .. దత్తప్పగూడెం సొసైటీని మోత్కూరులో అడ్డగూడూరు మండలం పరిధిలో కంచెనపల్లి సొసైటీని అడ్డగూడూరులో గుండాల పరిధిలోని మరిపడగ, సుద్దాల సొసైటీలను గుండాల సొసైటీలో విలీనం చేశారు. బొమ్మలరామారం మండలంలో గతంలో 5 సొసైటీలు ఉండగా మేడిపల్లి, బొమ్మలరామారం, జలాల్‌పూర్, నాగినేనిపల్లి,చీకటిమామిడి గ్రామాల్లోని సొసైటీలను బొమ్మలరామారం సొసైటీలో విలీనం చేశారు. ఆత్మకూరు(ఎం) మండలంలోని కూరెళ్ల సొసైటీని ఆత్మకూరు(ఎం) సొసైటీల్లో విలీనం చేశారు. ఆలేరు మండల పరిధిలో గతంలో 7 సొసైటీలు ఉండగా ... అందులోని గొలనుకొండ, ఎక్కుర్తి, కొల్లూరు, కొలనుపాక సొసైటీలను, ఆలేరు సొసైటీలో విలీనం చేయగా చిన్నకందుకూరు, మోటకొండూరు సొసైటీలను వంగపల్లి పీఏసీఎస్‌లో విలీనం చేశారు. కాచారం,మాసాయిపేట, కాచారం, మల్లాపూర్, ధైరాయిపల్లి సొసైటీలను యాదగిరిగుట్టలో విలీనం చేశారు. సంస్థాన్‌నారాయణపురం మండలంలోని జుబ్లక్‌పల్లి సొసైటీని గుజ్జసొసైటీలో విలీనం చేశారు. అలాగే వలిగొండ మండలంలో గతంలో 7 సొసైటీలు ఉండగా టేకులసోమారం, యర్లరేపాక, నాగారం సొసైటీలను వలిగొండ సొసైటీలో విలీనం చేయగా, వేములకొండ సొసైటీని ఆరూర్‌లో విలీనం చేశారు. తుర్కపల్లి మండలంలో గతంలో మూడు సొసైటీలు ఉండగా మాదాపూర్, వాసాలమర్రి సొసైటీలను రద్దు చేసి తుర్కపల్లి సొసైటీల్లో విలీనం చేశారు. బీ.బీ నగర్ మండలంలో వెంకిరాల, చిన్నరావులపల్లి సొసైటీలను రద్దు చేసి బీ.బీ.నగర్ సొసైటీల విలీనం చేయడం జరిగింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లక్షల రూపాయలతో నిర్మించిన భవనాలను వినియోగించుకునేలా ఆయకట్టును, రైతులను ప్రమాణికంగా తీసుకుని రైతులకు మెరుగైన సేవలు అందేలా నూతన సొసైటీలుగా విస్తరిస్తే ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు. ఆ దిశగా జిల్లా అధికార యంత్రాంగం అడుగులు వేసే పరిస్థితులు పుష్కలంగా కనిపిస్తున్నాయి.

## సమ్మెలో హమాలీలు

### (మొదటి పేజీ తరువాయి..)

హమాలీలు అంటున్నారు. 2024 అక్టోబర్ లో కార్మిక సంఘాలతో పౌరసరఫరాల శాఖ అధికారులు కూలి రేట్ల విషయమై చర్చించారు. కుదిరిన ఒప్పందం ప్రకారం కూలి రేట్ల పెంపు అమలు చేయకపోవడం అన్యాయం అంటూ నిరసన దీక్షలు చేస్తున్నారు. గతంలో బస్తాకు గోదాముల వద్ద లోడ్ చేయడంతో పాటు రేషన్ దుకాణాల వద్ద దిగుమతి చేసేందుకు 26 రూపాయలు చెల్లించేవారు. చర్చల ఫలితంగా 29 రూపాయలకు పెంచుతూ నిర్ణయించారు. నిర్ణయించిన ప్రకారం జనవరి 2024 నుండి పెంచిన కూలీ రేట్ల ను అమలు చేస్తామని నేటికీ అమలు చేయకపోవడంతో సమ్మె బాట పట్టారు. గోదాముల వద్ద హమాలీ లేకపోతే ఎగుమతులు దిగుమతులు ఇబ్బందిగా మారుతుంది. బియ్యం సరఫరా నిలిచిపోతుంది. ప్రస్తుతము విద్యాసంస్థలకు, రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా నిలిచింది. ఈనెల 2 నుండి సమ్మె ప్రారంభించడంతో నాలుగు రోజులుగా ఎగుమతులు దిగుమతులు నిలిచిపోయాయి. గోదాముల వద్దకు వచ్చిన లారీలు అక్కడే ఉండిపోతున్నాయి. మండల లెవెల్ స్టాక్ పాయింట్ల వద్ద పనిచేస్తున్న సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమ్మెతో బియ్యం సరఫరా నిలిచిపోవడంతో అధికారులు సంప్రదింపులు జరిపేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సమ్మెను విరమింప చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. హమాలీలు పెంచిన కూలీ రేట్లకు సంబంధించి వెంటనే జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వారు చేస్తున్న సమ్మెకు వివిధ పార్టీల నాయకులు, కార్మిక సంఘాలు మద్దతు తెలుపుతున్నాయి. దీక్షా శిబిరాల్లో నాయకులు కార్మికులకు సంఘీభావం తెలుపుతున్నారు. ప్రతినెల మొదటి వారంలో విద్యాసంస్థలకు, రేషన్ దుకాణాలకు, అంగన్వాడి కేంద్రాలకు, సంక్షేమ వసతి గృహాలకు బియ్యం సరఫరా చేస్తారు. నిర్ణయించిన సమయంలోపు బియ్యం సరఫరా చేయకపోతే విద్యార్థులకు ఆహారం అందించటం కష్టమవుతుంది. ఒక్కొక్క మండల లెవెల్ స్టాక్ పాయింట్ల వద్ద 50 నుండి 60 వరకు హమాలీలు పనిచేస్తుంటారు. ఒక్కొక్క మండల లెవెల్ స్టాక్ పాయింట్ల నుండి ఏడు నుంచి పదివేల క్వింటాళ్ల బియ్యం ప్రతినెల ఎగుమతి దిగుమతి జరుగుతుంది. వందల సంఖ్యలో హమాలీలు పనిచేస్తుంటారు. పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచిన కూలీ రేట్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తుంటే ప్రభుత్వము నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని హమాలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలీచాలని కూలీరేట్లతో నానా ఇబ్బందులు పడుతున్నామన్నారు. పెంచిన కూలీరేట్లకు సంబంధించి జీవోను సైతం విడుదల చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని కనపరుస్తుందన్నారు. తప్పని పరిస్థితుల్లో సమ్మెకు దిగాల్సి వచ్చిందని వారు అంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ, దేవరకొండ, నల్లగొండ, పెద్దవూర, నిడమనూరు, నాంపల్లి, చండూరు, నకిరేకల్, సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్, తుంగతుర్తి, భువనగిరి, ఆలేరు, చౌటుప్పల్, రామన్నపేట, మోత్కూరు లలో ఎం ఎల్ ఎస్ గోదాములు ఉన్నాయి. హమాలీల సమ్మెతో గోదాములు మూతపడ్డాయి. దిగుమతి కోసం గోదాములకు వచ్చిన లారీలు అక్కడే ఉండిపోయాయి. ఎగుమతి దిగుమతి కూలి బస్తాకు 26 రూపాయల నుంచి 29 రూపాయలు ఇవ్వాలని మహిళా స్వీపర్ల వేతనం కొత్తదర ప్రకారం అదనంగా వెయ్యి రూపాయలు ఇవ్వాలని బోనస్ కొత్తదర ప్రకారం7,500 రూపాయలు ఇవ్వాలని యూనిఫాం కుట్టుకూలీ కొత్తదర ప్రకారం 1600 రూపాయలు ఇవ్వాలని దసరా మిఠాయి కొత్తదర ప్రకారం 900 రూపాయలు ఇవ్వాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు. రోడ్డు రవాణా సంస్థ తరహాలో వేతనాలను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కూలి రేట్ల పెంపుకు సంబంధించి కుదిరిన ఒప్పందం ప్రకారం రేట్ల అమలుకు జీవో జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం అంటున్నారు. ప్రభుత్వము స్పందించాలని నిలిచిపోయిన బియ్యం సరఫరా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## డ్రైవర్లకు కంటి చూపు మెరుగ్గా ఉండాలి

### (మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా చిట్యాల మండలం వట్టిమర్తి స్టేజి వద్ద జాతీయ రహదారి పక్కన గల దూన్ పంజాబీ ధాబాలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్షల కేంద్రాన్ని ఆయన ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మొదటిసారిగా నల్గొండ జిల్లాలో రహదారిపై ప్రమాదాలను నివారించేందుకు గాను డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలతో పాటు కళ్లద్దాల పంపిణీ కార్యక్రమాన్ని వినూత్నంగా చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రపంచంలోనే భారతదేశంలో అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, తెలుగు రాష్ట్రాల్లో సైతం ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై ప్రతిరోజు 70 నుంచి 80వేల వాహనాలు తిరుగుతున్నాయని, ఈ రహదారిపై ప్రమాదాలను నివారించేందుకే వినూత్నంగా డ్రైవర్లకు దాబా హోటళ్లలోనే కంటి పరీక్షలు నిర్వహించి, ఎవరికైనా దృష్టిలోపం ఉన్నట్లయితే తక్షణమే అద్దాలు ఇచ్చే విధంగా జిల్లా పోలీసు, రవాణా శాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రహదారి ప్రమాదాల వల్ల ప్రాణాలు కోల్పోవడమే కాకుండా కుటుంబాలు వీధిన పడతాయని, ప్రాణాలు కాపాడే ఒక మంచి కార్యక్రమాన్ని డ్రైవర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిని ఆరు లేన్లుగా మార్చేందుకు మే నెల చివరి నాటికి టెండర్లు పూర్తి చేసి పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ డ్రైవర్లు,

వాహనదారులు రహదారి నియమాలను పాటిస్తే 70శాతం ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. లారీ డ్రైవర్లు దూర ప్రాంతాల నుంచి ప్రయాణం చేస్తూ వాహనాలు నడుపుతుంటారని, సమయం లేకపోవడం, సరైన పరీక్షలు నిర్వహించుకునేందుకు డబ్బులు లేకపోవడం వంటి కారణాలతో దృష్టిలోపం వల్ల ప్రమాదాలు జరుగుతుంటాయని, వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ డ్రైవర్ల దృష్టిని పెంచడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. 2023లో జిల్లాలో 58 బ్లాక్ స్పాట్లు కేంద్రాలు ఉండగా ఈ సంవత్సరం జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యల వల్ల వాటిలో 17తగ్గించామని, మరింత పటిష్టం చేసి ప్రమాదాలను నివారిస్తామని చెప్పారు. డ్రైవర్లు తప్పనిసరిగా సీటు బెల్టు పెట్టుకోవాలని, రహదారి భద్రత నిబంధనలను తప్పకుండా పాటించాలని కోరారు. జిల్లాలో ప్రతి సంవత్సరం 800 వరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు.

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ దూరం చూపు, దగ్గర చూపు సమస్యలు ఉండడం నిరంతరం విధుల్లో ఉంటూ సమయం లేక కళ్లను పరీక్షించుకోలేక, దృష్టిలోపం వల్ల డ్రైవర్లు ప్రమాదాలకు గురవుతున్నారని, ఇలాంటి ఉచిత కంటి వైద్య పరీక్షల వల్ల ప్రమాదాలు జరగకుండా ఉంటాయని, ఇది ఒక మంచి అవకాశం అని అన్నారు.

హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగేవని, వీటన్నింటిపై కేంద్రమంత్రితో చర్చించి బ్లాక్ స్పాట్ లను గుర్తించి ఆ బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు జరగకుండా మంత్రి రహదారిని ఆరు లైన్లుగా మార్చడమే కాకుండా, పనులను ప్రత్యేకించి బ్లాక్ స్పాట్ లను మూసివేసే కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. జాతీయ రహదారిపై డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరాలు నిర్వహించడం రాష్ట్రానికే ఆదర్శమని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ డిప్యూటి కమీషనర్ వాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, ఆర్టీవో లావణ్య, ఆర్డీవో అశోక్ రెడ్డి, డీఎస్పీ కొలను శివరాంరెడ్డి, తహసీల్దార్ కృష్ణానాయక్, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నాయకులు కాటం వెంకటేశం, జనగాం రవీందర్ గౌడ్, గుడిపాటి లక్ష్మీనర్సింహా, నర్రా మోహన్ రెడ్డి, ఎద్దులపూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులు ఆదివాసి సమస్యలపై పూర్తిస్థాయిలో అధ్యయనం

## ఎఐసిసి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దిపా దాస్ మున్షి

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 5*

నందికొండ మునిసిపాలిటీ పరిధిలోనే స్థానిక హిల్ కాలనీలో ఉన్న విజయ్ విహార్ అతిథి గృహంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 5 నుంచి 11 వరకు జరిగే గిరిజన,ఆదివాసీ సాధికారిత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సభకు ముఖ్య అతిథులుగా ఎఐసిసి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దిపా దాస్ మున్షి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు హాజరయ్యారు ఈ సందర్భంగా వారికి స్థానిక ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి ఎంపీ రఘువీర్ లు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దీపా దాస్ మున్షి మాట్లాడుతూ దేశంలో ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని వెల్లడించారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సమయంలో ఆదివాసీ సమస్యలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసారనిఅన్నారుదేశ ప్రజలు అనగానే కేవలం పట్టణ, పల్లె ప్రజలే కాదని ఆదివాసీలు గిరిజనలూ, గిరిజన ప్రాంతాలూ లేక్కలోకి వస్తార న్నది పాలకులు గమనించాలని అన్నారు. గిరిజనులు, తాండా వాసులను కేవలం ఓటర్లుగా మాత్రమే చూస్తే మొత్తం దేశాభివృద్ధికి అర్థం లేదని అధికారంలో ఉండి కూడా అటవీ, గిరిజన ప్రాంతాలను నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సమంజసమని పరోక్షంగా బిజెపి ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఎస్టీలకు కాంగ్రెస్ చేసిన సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె పార్టీ శ్రేణులను కోరారు. రాష్ట్రంలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం గిరిజన అభివృద్ధి కోసం ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదని కేంద్రం నుంచి నిధులు వచ్చినా కానీ అవి ఏమాత్రం గిరిజన అభివృద్ధికి



ఉపయోగించ లేదని అన్నారు. ఆ తరువాత తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ దేశం నలుమూలలా కాంగ్రెస్ పార్టీ ప్రభావం ఉందని కానీ బిజెపి ప్రభుత్వం దేశాన్ని గొప్పగా పాలించామని గొప్పలు చెప్పుకోవడం తప్ప నిజానికి అసలు అభివృద్ధి చెందాల్సిన అటవీప్రాంతాలు, గిరిజన తాండా వాసుల జీవితాలు ఎక్కడ వేసిన గొంగళి సామెతలానే వున్నదని, బిజెపి వారి వైభవం గురించి ప్రచారం చేసు కోవడమే తప్ప వాస్తవానికి గిరిజనులకు, అటవీప్రాంతాల వాసులకు ప్రత్యేకించి చేసిందేమీ లేదన్నారు.వారు అధికార కాంక్షతో ఎన్నికలు గెలవడం తప్ప ప్రజలకు మంచి నాణ్యమయిన జీవితాన్ని ఎన్నడూ ఇవ్వలేదని గ్రామీణ, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందుం టుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ డి సి సి అధ్యక్షులు శంకర్ నాయక్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ లింగారెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన డాక్టర్ యేకుల రాజారావు

*కొండ మల్లె పల్లి ప్రభాత వార్త జనవరి05*



మండల కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో ఎమ్మెల్యే బాలు నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఎస్పీ నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు, బీఎస్పీ ఈసీ మెంబర్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు, రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బహుజన మేధావి డాక్టర్ యేకుల రాజారావు.కాంగ్రెస్ పార్టీలో చేరిన యేకుల రాజారావుకు తగిన ప్రాధాన్యం గుర్తింపు కాంగ్రెస్ పార్టీ ఇస్తుందని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన డాక్టర్ యేకుల రాజారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విధానాలను మహాపురుషుల ఆశయాలను కొనసాగిస్తున్న బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధి లక్ష్యంగా ఆకాంక్షల కనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గం అదేవిధంగా దేవరకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలునాయక్ అమలు చేస్తున్న ప్రజా పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.గత కొంతకాలంగా దేశంలో బిజెపి ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజల మధ్య కుల మత వివక్షతను ప్రాంతీయ వీక్షితను పెంచుతూ దేశ విచ్ఛిన్నానికి కుట్రలు చేస్తూ భారత రాజ్యాంగాన్ని మార్చి మనస్మృతినే రాజ్యాంగంగా అమలు జరిపి ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు మహిళలకు ఎలాంటి జీవించే హక్కు లేకుండా చేయాలని కుట్ర చేస్తున్నది ఇలాంటి వాటిని రూపుమాపాలంటే రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో పనిచేస్తున్న బలమైన జాతీయ పార్టీ కాంగ్రెస్ పార్టీకే సాధ్యం, రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షణకు రాజ్యాంగాన్ని కాపాడేటందుకు పార్లమెంట్ లో రాజ్యాంగం పట్టుకుని ప్రమాణ స్వీకారం చేయడం, దేశంలో బాబాసాహెబ్ కల్పించిన హక్కులు ప్రతి పౌరుడికి దక్కాలని రాజ్యాంగ బద్ధంగా అన్ని వర్గాల ప్రజలకు అన్ని హక్కులు కల్పించేది ఒక కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలూ చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలపట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యవర్గ సభ్యులు, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎం ఎ సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, పట్టణ అధ్యక్షుడు ఎం ఏ కైసర్ ఖాన్, మాజీ జడ్పిటిసి సలహాదారు పసు నూరి యుగేందర్ రెడ్డి, మారుపాకుల సురేష్ గౌడ్, ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు యేకుల సురేష్, కొర్ర రాంసింగ్, కిన్నెర హరికృష్ణ, వెంకటేష్ చౌహాన్, రవి నాయక్, శ్రీరాములు, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, కోట్ల జగదీష్ పటేల్, మాజీ ఎంపిటిసీ ఇస్లావత్ శంకర్ నాయక్, బోయిని చంద్రమోళి, దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లు అందజేత

**నిడమనూరు ప్రభాతవార్త జనవరి5** నిడమనూరు మండలానికి చెందిన ఊట్కూరు, వెంకటాపురం గ్రామాలకు చెందిన బాష్పాక గణేష్ మరియు వజ్ర శ్రీనివాస్ యాదవ్ కు వికలాంగులకు నాగార్జునసాగర్ లో నాగార్జున సాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి తన సొంత నిధులతో ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ దివ్యాంగు లకు ( వికలాంగులకు) ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకత సత్యం, ఊట్కూర్ మాజీ సర్పంచ్ నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్, శివ మారయ్య,, నర్సింగ్ కృష్ణయ్య, చిన్న వీరయ్య, సతీష్ నర్సింగ్ శ్రీను, కొండా శ్రీనివాస్ రెడ్డి, సైదులు, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గోదా రంగనాయకుల కళ్యాణం



**హాలియా, ప్రభాతవార్త, జనవరి 5:** ధనుర్మాస పూజలలో భాగంగా ఆదివారం గోదా రంగనాయకుల స్వామి కళ్యాణాన్ని సాయి మందిరం అధ్యక్షుడు తేలపోలు శేఖర్ నివాసంలో ఘనంగా నిర్వ హించారు. సీతారామ చంద్రస్వామి ఆలయం ఆధ్వర్యంలో హాలియాలో ప్రతిరోజు ఒక ఇంటిలో పూజారి వెంకటాచార్యుల ఆధ్వర్యంలో గోదా రంగనాయకుల స్వామి కళ్యాణాన్ని నిర్వహిస్తున్నారు. విశిష్టమైన ధనుర్మాసంలో గోదారంగ నాయకుల స్వామి కళ్యాణం నిర్వహించిన, చూసిన కుటుంబానికి అన్ని రకాలుగా శుభం కలుగుతుందని భక్తుల నమ్మకం. మహిళలు భక్తులు పూజలో పాల్గొని స్వామివారి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. పూజా కార్య క్రమంలో గార్లపాటి శోభ, చిట్టిపోలు పద్మ, రాజేశ్వరి, శైలజ , రాజ్యలక్ష్మి, జ్యోతి, పద్మావతి, చిట్టిపోలు యాదగిరి, సక్రు నాయక్ , శివకుమార్, చీదెళ్ల లింగయ్య, వీరమల్ల కృష్ణయ్య, ఈదయ్య, రేపాల రమేష్, వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు వెల్లువ

*హాలియా, ప్రభాతవార్త, జనవరి 5:*

నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి నూతన సంవత్సరంలో నియోజకవర్గానికి రావడంతో పలువురు ముఖ్య నాయకులు కార్యకర్తలు వారిని కలిసి పూలమాలలు, శాలువాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, కుందూరు వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, అలుగుల రమణా రెడ్డి, అలుగుల వెంకట్ రెడ్డి, కోట నాగిరెడ్డి, మజారుద్దీన్, నామిని సుధాకర్, పాండు నాయక్, పొదిల కృష్ణ, గడ్డం రమణయ్య, ఉన్నారు.

## అన్నదానం అభినందనీయం : మలిగిరెడ్డి లింగారెడ్డి



**హాలియా, ప్రభాతవార్త, జనవరి 5:** వృద్ధులకు, వికలాంగులకు, అనాధలకు, యాచకులకు మధ్యాహ్న ఉచిత అన్నదాన ప్రసాద వితరణ కార్య క్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి అన్నారు. ఆదివారం హాలియా బస్టాండ్ లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వీరాభిమాని, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తరి నాగయ్య ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి సహకారంతో ఇట్టి మహత్తర కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిరోజు నిర్వహిస్తామని అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జానీ, మదర్, అంజి, రాంబాబు పాల్గొన్నారు.

## దళిత ప్రధానోపాధ్యాయునిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పెరిక విజయ్ కుమార్



**పెద్ద అడిశర్లపల్లి 05 జనవరి ప్రభాత వార్త:** రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దళిత ఉపాధ్యాయునిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పెరిక విజయ్ కుమార్ డిమాండ్ చేశారు, ఆదివారం నాడు అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద కెవిపిఎస్ ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత ప్రధానోపాధ్యాయునిపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి వారి పైన కఠిన చర్యలు తీసు కోవాలని ఆయన అన్నారు, ప్రధానోపాధ్యాయునిపై దాడి చేసిన వారిని శిక్షించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు నల్ల రామస్వామి, రావుల యాదయ్య, రఘుమా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 10న కబడ్డీ అసోసియేషన్ కమిటీల ఎన్నిక

**అనంతగిరి జనవరి 05 ప్రభాత వార్త:** అనంతగిరి మండల కబడ్డీ అసోసియేషన్ హడహక్ కమిటీల ఎన్నికను ఈ నెల 10వ తేదీన ఆయా మండల కేంద్రాల్లో జిల్లా కబడ్డీ అసోసియేషన్ హడహక్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు కమిటీ జిల్లా చైర్మన్, కన్వీనర్ భూలోకరావు, కర్తయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత కలిగిన కబడ్డీ క్రీడాకారులు ఈ ఎన్నికలో పాల్గొని నూతన కమిటీలను ఎన్ను కోవాలని కోరారు.

# అర్హులందరికీ ప్రజా సంక్షేమ పథకాలు

## ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి

**కోదాడ, జనవరి 5 , ప్రభాతవార్త:** ఇది ప్రజా ప్రభుత్వమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నట్లు స్థానిక శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా సిఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 123 మంది కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు రూ. 1కోటి 23 లక్షల 3 వేల రూపాయల కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి 291 మంది లబ్ధిదారులు అనంతగిరి 23, చిలుకూరు 53, కోదాడ మండలం 47, కోదాడ పట్టణం 49, మోతే 38, మునగాల 40, నడిగూడెం 36 మంది లబ్ధిదారులకు రూ. 1 కోటి3 లక్షల 3500 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ ఎమ్మార్వో వాజిద్ అలీ మున్సిపల్ కమిషనర్ రమాదేవి, టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మార్కెట్ కమిటీ



చైర్పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు, పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు సుందరి వెంకటేశ్వర్లు, కోశాధికారి గరినే శ్రీధర్, కౌన్సిలర్లు గంధం యాదగిరి, వంటి పులి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

*మునగాల జనవరి 5 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు షరతులు లేకుండా అమలు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం చందా చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు ఇండ్లు భూమి లేని పేదలకు రూ 12000/లు వెంటనే అమలు చేయాలని. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఇండ్ల కోసం ప్రజలు ఎంతో కాలం నుండి ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఇండ్లు లేని పేదలకు రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లకు నేటికి బిల్లులు రాలేదని ప్రభుత్వము వాటికి కూడా బిల్లులు మంజూరు చేయాలని కోరినారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీటిని వెంటనే అమలు చేయాలని రేషన్ కార్డులు గత పది సంవత్సరాల కాలంలో ఒక్కరికి కూడా రేషన్ కార్డులు మంజూరు చేసిన పాపాన పోలేదు తక్షణమే అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయగలరని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా జూలకంటి విజయ లక్ష్మి బచ్చలకూర స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు స్టాలిన్ రెడ్డి, వెంకన్న, ఉపేందర్, మల్లారెడ్డి, వెంకట కోటమ్మ, నాగయ్య, కృష్ణారెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా పానుగోటి రంగా

*మునగాల జనవరి 5 ప్రభాతవార్త*

బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా మునగాల మండలం రేపాల గ్రామానికి చెందిన పానుగోటి రంగాను ఎంపిక చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బీసీల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నుంచి అందించాల్సిన సంక్షేమ ఫలాల కోసం బీసీ సంక్షేమ సంఘం అనేక పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రంలో, దేశంలో బీసీల అధికారమే లక్ష్యంగా మునుముందు మరిన్ని పోరాటాలు నిర్వహిస్తా మన్నారు. రాష్ట్రంలో ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన కులగణన ప్రకారంగా బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన పానుగోటి రంగాను అభినందించారు. అధ్యక్షుడు పానుగోటి రంగా మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసిన



ఆర్.కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలో బీసీల అందరిని ఐక్యం చేసుకొని బీసీల సంక్షేమానికి ఉద్యమిస్తానన్నారు. నాపై ఉంచిన నమ్మ కాన్ని వమ్ము చేయకుండా బీసీల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు పోతనన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ పిల్లుట్ల శ్రీనివాస్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్య యాదవ్, బిసి యువజన సంఘం కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్, బీసీ నాయకులు రాజేష్, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో ఉన్నత విజయాలను సాధించాలి

*కోదాడ, జనవరి 5,ప్రభాతవార్త:*

విద్యార్థులు కష్టపడి క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత స్థానానికి చేరుకోవాలని రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ కళాశాల చైర్మన్ బాణాల వసంత వెంకట్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం కళాశాలలో కోదాడ నియోజకవర్గ స్థాయిలో ఏఐఎస్ఎఫ్ ఏఐ వైఎఫ్ ల ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాన్ని వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ఉన్నటువంటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా వారి చదువులను కొనసాగించి ఉన్నత స్థాయిలో ఎదిగి వారి తల్లిదండ్రులకు, చదువు నేర్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు టాలెంట్ టెస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ టాలెంట్ టెస్ట్ కార్యక్రమానికి 490 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు ఈ పోటీల్లో విజేతలైన వారికి ఈనెల 8వ తారీకు బుధవారం రోజున బహుమతులు అందజేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తమన్నా నరేష్ చందు కుమార్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారావు సిరికొండ శ్రీనివాస్ మహేష్ రమేష్ మండవ మధు జ్యోతి శైలజ షేఫియా పుష్పలత శ్రావణి అనన్య చందన వాసంతి ఉద్విత తదితరులు పాల్గొన్నారు.






## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి


*నడిగూడెం, జనవరి 5, ప్రభాతవార్త*



మండలంలో ని వల్లపురం గ్రామంలో సిపిఎం పార్టీ సభ్యత్వ నమోదు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 25వ తారీకు నుండి 28వ తారీకు వరకు సంగారెడ్డిలో జరిగే 4వ సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కూలీల సమస్యలు, రైతుల సమస్యలు,కార్మికుల సమస్యలు చర్చించినట్లు ఆయన తెలిపారు. రాబోయే కాలంలో ప్రజా సమస్యల మీద పోరాటాలకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పి.అనిఫ్, ఎస్ కే సైదా హుస్సేన్, శాఖ సభ్యులు వెంకటాచారి, ఉపేంద్ర చారి, నాగేంద్ర చారి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ


*నడిగూడెం, జనవరి 5, ప్రభాతవార్త*



మండలం లోని రామాపురం గ్రామానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబి దారులకు ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరు వెంకట్ రెడ్డి పంపిణీ చేశారు. ప్రభుత్వము అందజే సే సంక్షేమ కార్యక్రమాలను వినియోగించు కోవాలని వెంకటరెడ్డి కోరారు. పేద ప్రజల సంక్షేమం దృశ్య ప్రభుత్వము ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

*చిలుకూరు 5 ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన ఇద్దరికీ ప్రభుత్వం నుండి మంజూరైన సీఎం ఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు చిలుకూరు గ్రామానికి చెందిన దొంతగాని రాములమ్మ మరియు వట్టి సైదులు వివిధ ఆరోగ్య కారణాల చేత హాస్పటల్లో చికిత్స పొంది సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం కింద చెక్కులు అందినట్లు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్. కె పాషా తెలిపారు ఈ కార్యక్రమంలో పొందూరి రమేష్ గంగిరెడ్డి నాగిరెడ్డి దొంతగాని నరసింహారావు కొండ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# సిపిఎస్ అభ్యర్థిని శాసనమండలి సభ్యునిగా పంపించాలి

**-టీఎస్‌సీపీఎస్ యూనియన్ అధ్యక్షులు కాకాని లక్ష్మణమూర్తి**

*జనగామ టౌన్, జనవరి 5 (ప్రభాతవార్త) :*

సీపీఎస్ అభ్యర్థిని శాసనమండలి సభ్యునిగా పంపించాలని టీఎస్‌సీపీఎస్ యూనియన్ అధ్యక్షులు కాకాని లక్ష్మణమూర్తి తెలిపారు. జనగామ జెడ్పీహాల్లో ఆదివారం జరిగినటువంటి కార్యవర్గ సమావేశంలో యూనియన్ అధ్యక్షులు లక్ష్మణమూర్తి మాట్లాడుతూ గతవదిహేళ్లుగా ఉద్యమిస్తున్న ఇంకా సిపిఎస్ అంతం కాకపోవడంతో శాసన మండలిలో సిపిఎస్ పక్షాన మాట్లాడే వ్యక్తి లేకపోవడమే కారణమని భావించి ఈసారి ఎమ్మెల్సీగా టిపిఎస్‌సిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కొలిపాక వెంకట స్వామిని బలపరిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ప్రభుత్వం ఏర్పడితే సిపిఎస్ రద్దుచేసి పాతపెన్షన్ అమలు వరుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ సభసాక్షిగా హామీఇవ్వడం జరిగింది. కానీ వరంగల్‌సభ సాక్షిగా ఇచ్చినహామీని సత్వరమే అమలుపరిచి పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో ఉద్యమాలను చూసినటువంటి కేంద్రప్రభుత్వం సిపిఎస్‌ను పక్కకుపెట్టి యూనిఫైడ్ పెన్షన్ స్కీమును అమలు పరచబోతుందని దీనిపై రాష్ట్రప్రభుత్వ నిర్ణయాన్ని ఏప్రిల్‌నెలలో తెలియజేయాలన్నారు. ఇప్పుడు యూనిఫైడ్ పెన్షన్స్ స్కీంఅమలు చేస్తే రెండులక్షల ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబాలు జీవితం అగమ్య గోచరమవుతుందన్నారు. శాసనమండలి ఎమ్మెల్సీ అభ్యర్థి కొలిపాక వెంకటస్వామి మాట్లాడుతూ గత 20ఏళ్లుగా ప్రభుత్వాలు అన్ని సిపిఎస్ ఉద్యోగులను మోసం చేస్తుందని అన్నారు. తాను గత దశాబ్దకాలంగా సిపిఎస్ ఉద్యమంలో పాల్గొని సీపీఎస్ ఉద్యోగుల బాధలు చూసానని అందుకే అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాన్ని స్వచ్ఛందంగా వదిలేసి సిపిఎస్ ఉద్యోగుల పక్షాన శాసనమండలి అభ్యర్థిగా నిలబడినట్లు తెలిపారు. సిపిఎస్ ఉద్యమంలో ఇదివరకే గ్రాటివిటీ ఫ్యామిలీ పెన్షన్ సాధించామని, ఇక సర్వీస్‌పెన్షన్ ఇస్తే పాత పెన్షన్ అమలు అవుతుందన్నారు. ప్రభుత్వం సత్వరమే పాతపెన్షన్ అమలుచేసి రెండులక్షల ఉద్యోగుల జీవితాలలో వెలుగునింపాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిసోజు లింగమూర్తి, జిన్నారపు బుచ్చన్న, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడం మనోజ్ కుమార్, కోశాధికారి బెజ్జం సునీల్‌కుమార్, హనుమకొండ జిల్లాఅధ్యక్షులు కందుల జీవన్‌కుమార్, జనగామ సహాధ్యక్షులు సుభాష్, రాజేష్, త్రిపాల్‌రెడ్డి, రాజు ఉపాధ్యక్షులు రామనందగిరి, జే.రమేష్, మహిళా ఉపాధ్యక్షురాలు సుకన్య, రజిత, సుహాసిని, కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.సదానందం, గాంధీ, సంయుక్త కార్యదర్శి గౌతమ్‌రాజ్, శ్రీధర్‌యాదవ్, కార్యదర్శి గ్యాదర్ల కుమారస్వామి, మంజుల, సాయిచంద్ ఉద్యోగ ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.




# టీపీటీఎఫ్ డైరీ క్యాలెండర్ 2025 ఆవిష్కరణ

*జనగామ టౌన్, జనవరి 5 (ప్రభాతవార్త) :*

ప్రజాపాలనలో ఏడాది గడిచినా సందర్భంగా పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, అదేవిధంగా ఉపాధ్యాయులకు, విద్యారంగానికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ డిమాండ్‌చేశారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) జనగామ జిల్లా కార్యాలయం ఉమాపతిభవన్‌లో ఆదివారం ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.ఎన్.రాజు, యం.డి.అంకుశావలి, స్టేట్‌కౌన్సిలర్ కుర్రెముల యాదగిరి, సీనియర్ నాయకుల చేతుల మీదుగా టీపీటీఎఫ్ నూతన సంవత్సరం 2025 డైరీ-క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2025 సంవత్సరంలో నైనా విద్యారంగ సమస్యలు పరిష్కరించి, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని కోరారు. ప్రజాపాలనకు ఏడాది గడిచినా సందర్భంగా సంవత్సరం క్రితం ఎన్నికల సందర్భంగా ఉపాధ్యాయులకు, విద్యారంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయంబర్స్ మెంట్, జీపీఎఫ్, సరెండర్ లీవు బిల్లులను వెంటనే చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న కరువుభత్యాన్ని వెంటనే విడుదల చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.ఎన్ రాజు, యం.డి.అంకుశావలి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని, సమానపనికి సమాన వేతనం అనే రాజ్యాంగ విలువను కాపాడాలని అన్నారు. పిఆర్సీ నివేదిక విడుదలచేసి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పూర్వ అధ్యక్షులు బి.లక్ష్మయ్య, సీనియర్ నాయకులు డి.నర్సింహారెడ్డి, టి.రామచంద్రం, వి.సదానందం, జిల్లాకమిటీ నాయకులు ఇమ్మడి అశోక్, సిహెచ్. సత్యనారాయణరెడ్డి, యం.లక్ష్మణ్ జీ, యు.శ్రీహరి, వై.వజ్రయ్యా, జే.రాజేందర్, బి.వెంకన్న, కే.సునంద, తోటరాజు, పి.రమేష్, వివిధ మండలాల బాధ్యులు జి. లచ్చి రాం, జే.వరప్రసాద్, బి.శ్రీనివాస్, కే.రాజయ్య, గుంటిపల్లి శ్రీనివాస్, రవిశంకర్, సత్యనారాయణపాల్గొన్నారు.




# డిప్యూటీ సీఎం కాన్వాయ్‌లో అపశృతి

**- అదుపుతప్పి చెట్లపొదల్లోకి దూసుకెళ్లిన పోలీసు వాహనం**

**- ఎస్సై చెన్నకేశవులు, డ్రైవర్‌కు తప్పిన ప్రమాదం**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఎస్కార్ట్‌గా వెళ్లిన జనగామ ఎస్ఐ వాహనం అదుపుతప్పి రోడ్డుపక్కన చెట్లపొదల్లోకి దూసుకెళ్లి తృటిలో పెనుప్రమాదం తప్పిన సంఘటన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాన్వాయ్‌లో చోటు చేసుకుంది. ఆదివారం వరంగ ల్‌లో ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెళ్తున్నారు. ఈ క్రమంలో జనగామ జిల్లాలో ని పెంబర్తి కాకతీయ కళాతోరణంవద్ద నుంచి డిప్యూటీ సీఎంఎస్కార్ట్ ముందు నుంచి జనగామ ఎస్ఐ చెన్నకేశవులు వాహనం వెళ్తుంది. ఈ సందర్భంగా కొద్దిదూరం వెళ్లగానే ఆయన వాహనం అకస్మాత్తుగా అదుపుతప్పి రోడ్డు పక్కన చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది. ఈసంఘటనలో కారుపాక్షికంగా దెబ్బతినగా ఎస్ఐ చెన్నకేశవులు, డ్రైవర్ తృటిలో పెనుప్రమాదం తప్పి సురక్షితంగా బయటపడ్డారు. కాగా, ఈసంఘటనపట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వరంగల్ సీపీతోపాటు డీసీపీలకు ఫోన్‌చేసి సంఘటనపట్ల విషయం తెలుసుకొని పరామర్శించగా, అదేవిధంగా ఎస్ఐ చెన్నకేశవులును సీపీతోపాటు డీసీపీ ఇతరపోలీసు ఉన్నతాధికారులు సంఘటనపట్ల విషయంతెలుసుకొని ఫోన్‌ద్వారా పరామర్శించినట్లు సమాచార




# మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో కట్ల రాజేందర్‌కు డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 5 (ప్రభాతవార్త) :*

కాకతీయ యూనివర్సిటీ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన కట్ల రాజేందర్‌కు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ డాక్టరేట్‌ను ప్రకటించారు. డాక్టర్ కట్ల రాజేందర్ "మెకానికల్ క్యారెక్టరైజేషన్ అండ్ ఆప్టిమైజేషన్ ఆఫ్ మెటల్ మాట్రిక్స్ కాంపోసిట్స్" అనే అంశంపై కిట్స్ కళాశాల అధ్యాపకులు ఆచార్య కే.ఈశ్వరయ్య పర్యవేక్షణలో తనసిద్ధాంత గ్రంథాన్ని పూర్తి చేశారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని భ్యాంకీపేట గ్రామానికి చెందిన డాక్టర్ కట్ల రాజేందర్ ప్రస్తుతం హైదరాబాదులో చైతన్య డీమ్డ్ టు బి యూనివర్సిటీలో మెకానికల్ డిపార్ట్మెంట్ మరియు సిడి ఈటిపి ఆపరేషన్స్‌లో పనిచేస్తున్నారు. డాక్టర్ రాజేందర్‌కు పలువురు అధ్యాపకులు కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

# ఆంజనేయ స్వాముల ఇరుముడి కార్యక్రమం

*నార్కట్‌పల్లి, జనవరి 5 (ప్రభాతవార్త)*



మండలంలో ఆంజనేయ స్వామి మాలధారణ చేసి మండల దీక్ష పాటించిన హనుమాన్ భక్తులు తమ దీక్ష కాలం పూర్తయిన సందర్భంగా ఇరుముడులను కట్టుకుని మొక్కులు తీర్చుకోడానికి బయలుదేరారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు గుండెపూడి జానకిరామశర్మ ప్రత్యేక పూజా కార్య క్రమాలను నిర్వహించి ఇరుముడులను ధారణ చేయించారు. కార్యక్రమానికి హాజరయిన మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆంజనేయ స్వామి పాటల పుస్తకాన్ని ఆవిష్కరించారు.కార్యక్రమంలో మాజి ఎంపిటిసి రాధారపు విజయలక్ష్మి, మాదవ యదవెల్లి మాజి ఉపసర్పంచ్ కొప్పు నాగరాజు, మాలాధరులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకలిబాధను తీర్చడంలో తమ వంతు సహాయం

*నార్కట్‌పల్లి, జనవరి 5 (ప్రభాతవార్త)*




రోడ్డుపై ఉన్న నిరాశ్రితులు, నిరుపేదలు, అభాగ్యులకు ఒక్కపూటైనా పట్టెడు అన్నం పెట్టాలన్న ఉద్దేశ్యంతో ప్రారంభించిన మనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు దాతలు.ఇటీవలి ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన ఉయ్యాల కళ్యాణి నరేందర్ దంపతులు తమ సంతోషాన్ని పంచుకోడానికి మనం సంస్థ ద్వారా ఆదివారం నిరుపేదలకు అన్నదానం చేశారు.కార్యక్రమానికి సహాయ సహకారం అందించిన దాతలకు సంస్థ నిర్వాహకులు దైద నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆదర్శ వైద్యులసంఘం నూతన మండలకమిటీ ఎన్నిక

*బచ్చన్నపేట, జనవరి 5 (ప్రభాతవార్త) :*



బచ్చన్నపేట మండల ఆదర్శ వైద్యులసంఘం నూతన మండలకమిటీ అధ్యక్షులుగా బండారి ఆంజనేయులు, కార్యదర్శిగా రాపల్లి చక్రపాణి, ఉపాధ్యక్షులుగా దొంతుల ఉమా మహేశ్వర్, కోశాధికారిగా నారా ప్రసాద్, గౌరవ అధ్యక్షుడిగా బైరగొని కనకయ్యగౌడ్, కార్యవర్గ సభ్యులుగా ఇటికల అభినయ్, కొంతమ్‌రామ్, ఎలికట్టె శ్రీను, మదూరి రామనాథం, బత్తుల రాజేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం సీనియర్ నాయకులు ఎమ్ కృష్ణ, అల్లి ఉమాకాంతం, కేతోజు భాస్కర్, మంతెన రమేష్ వివిధ గ్రామాల ఆదర్శవైద్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఇన్స్పైర్ మానక్ ఎగ్జిబిషన్‌కు ఎంపికైన శివ తులసి

**చింతపల్లి,జనవరి5,ప్రభాతవార్త:**

ఈ నెల 3,4 తేదీల్లో నల్లగొండలోని డాన్‌బోస్కో ఉన్నత పాఠశాల యందు నిర్వహించిన జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో జడ్పీహెచ్‌ఎస్ కుర్మపల్లిలో పదవ తరగతి చదవుతున్న శివ తులసి ప్రదర్శించిన సేఫ్టీ ఎలక్ట్రికల్ స్ట్రీట్ పోల్ అనే ప్రాజెక్టు స్టేట్ లెవెల్‌కు ఎంపికై శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చేతులమీదుగా ప్రశంసా పత్రం,మెమొంటోను అందుకున్నారు.ఈ ప్రాజెక్టు గైడ్ టీచర్ సిలువేరు నారాయణ మాట్లాడుతూ వర్షాకాలంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా కరెంటు స్తంభాలకు కూడా కరెంటు ప్రవహించడంద్వారా అనేకమంది ప్రమాదాలకు గురి అవుతున్నారని,దానికి నివారించడానికి ఏర్పాటు చేసిందే ఈ ప్రాజెక్టు అని అన్నారు.దీనిలో ముఖ్యంగా కరెంటు స్తంభంలో కరెంటు ప్రవహిస్తున్నప్పుడు అలర్ట్ చేయడానికి హెచ్చరికగా రెడ్‌లైట్ అమర్చడం జరిగిందని,దానిని కూడా గమనించకుండా కరెంట్ పోల్ దగ్గరికి వెళ్తే బీప్ సౌస్తుందని తెలిపారు.దీంతో ఎవరు కూడా కరెంట్ ప్రవహిస్తున్న స్తంభాన్ని ముట్టుకోకుండా తద్వారా ప్రమాదాలకు గురి కాకుండా ఉంటారని తెలియజేశారు.ఈ ప్రాజెక్టు స్టేట్ లెవెల్‌కి ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు ఆ విద్యార్థినిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*నాగార్జునసాగర్ , ప్రభాతవార్త జనవరి ,5*



1989ఖ90 వ సంవత్సరంలో నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని మోడల్ హైస్కూల్లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమతో కలిసి చదువుకొని ఈ లోకం నుండి వెళ్లిపోయిన మేరీ ,ఆంథ్రోస్, మల్లికార్జున ,బాలు నాయకులకు మోనం పాటించి నివాళులర్పించారు . అనంతరం తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. గత 35 సంవత్సరాల క్రితం తాము చదువుకున్న పాఠశాల ఆవరణలో తమ ఆడుకునే ఆటలను అప్పటి మధురమైన రోజులను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. 35 సంవత్సరాల తర్వాత కలుసుకున్న ఒకరినొకరు తమ చేస్తున్న ఉద్యోగాల గురించి తమ కుటుంబాల గురించి ఒకరికొకరికి వివరాలు తెలియజేసుకుంటూ అహ్లాదంగా గడిపారు. ఈ సందర్భంగా పదవ తరగతి చదువుకున్నప్పటి ఫోటోలతో ప్రస్తుతం ఉన్న ఫోటోలతో నాడు నేడు నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించి పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వసంత, పెద్ది లక్ష్మి ,నాగరత్నం, రాజ్యలక్ష్మి, రజియా సుల్తానా, రమాదేవి, ఈశ్వరమ్మ, వసంత రాంబాబు, అనురాధ ,, పర్వీన్ బేగం ,జయమ్మ , పద్మ ,వెంకట్రావు ,బాబ్జి ,మల్లికార్జున విజయ్ కుమార్ ,గోపాల్ ,సునీల్,, ప్రతాప్, కాజా శివకుమార్ ,శ్రీరాములు, రాఘవేంద్ర ,నరసింహమూర్తి, రామకృష్ణ, అజీజ్, సుదర్శన్ చక్రవర్తి ,వి శ్రీను ,వేణు, జహంగీర్ , పద్మాచారి ,సత్యనారాయణ , నిరంజన్ ,తదితరులు పాల్గొన్నారు.

# పార్టీబలోపేతానికి కృషి చేయాలి

*నార్కట్‌పల్లి, జనవరి 5 ప్రభాతవార్త*



స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను ఎండగట్టి బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించి పార్టీ బలోసేతానికి క్షేత్రస్థాయిలో కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించారు.నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య,మండల బిఆర్ఎస్ నాయకులు మాజి ఎంపిటిసి చిరుమర్తి యాదయ్య హైద్రాబాదులోని కేసీఆర్ నివాసంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకుని నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.పార్టీని నమ్ముకున్నవారిని అమ్మలా కాపాడుకుంటామని కేసీఆర్ అన్నట్లు వారు తెలిపారు.మాజి మంత్రి జగదీశ్వర్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# చికిత్సపొందుతున్న క్షతగాత్రుడిని పరామర్శ

.....మాజి ఎమ్మెల్యే కూసుకుంట్ల



**మర్రిగూడ,జనవరి5,ప్రభాతవార్త:** మర్రిగూడ మండలం ఎర్రగండ్లపల్లికి చెందిన బిఆర్ఎస్ యువజన నాయకుడు సంతోష్ యాదవ్ తండ్రి లక్ష్మయ్య గత రాత్రి రోడ్డు ప్రమాదానికి గురై కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సమాచారం తెలుసుకొని మాజి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆదివారం ఉదయం ఎల్బీనగర్ యశోద ఆసుపత్రిలో ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. అదేవిదంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్,పి.నరసింహారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు ముద్దం శ్రీనివాస్,వనపర్తి వెంకటయ్య,మెరుగు మురళి, చామకూర వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి క్యాలెండర్ ఆవిష్కరణ

*చండూరు/గట్టుప్పల్,జనవరి5,ప్రభాతవార్త:*



గట్టుప్పల్ మండల పరిధిలోని మార్కండేయస్వామి దేవస్థానంలో 2025 సంవత్సర పద్మశాలి క్యాలెండర్‌ను ఆ సంఘం నాయకులు ఆదివారం ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు అవ్వారు శ్రీనివాస్, తాజా మాజి జెడ్పీటిసి కర్నాటి వెంకటేశం,మాజి ఎంపిటిసి చెరుపల్లి భాస్కర్,మాజి సర్పంచ్ కర్నాటి అశోక్,దేవస్థాన పాలకవర్గ సభ్యులు,పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అపూర్వమైన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళణం

**నార్కట్‌పల్లి, జనవరి 5 ప్రభాతవార్త** 38 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళణానికి నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా నిలిచింది.1987లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళణం ఆదివారం నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.అప్పటి తమ జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ తమ తమ స్నేహితులను కలుసుకుని ఒకరినొకరు పలకరించుకుని ఆనందోత్సాహాలను పంచుకున్నారు.తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సాన్మనించి తమ జీవితాలను తర్చిద్దిదడానికి చేసిన కృషికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు మాట్లాడుతూ పాఠశాల భవనం శిధిలావస్థకు చేరిని నేపథ్యంలో తమ తమ పలుకుబడిని ఉపయోగించి పాఠశాల భవన పునరుద్దరణకు కృషి చేసి ముందు తరాల విద్యార్థులకు మేలు చేయాలని, గతంలో పాఠశాలకు నిధులు మంజూరు కాగా అవి ఏ కారణం చేత వెనక్కి మళ్ళాయో తెలుసుకుని మన మండల వాసి అయిన ప్రస్తుత రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ద్వారా ఆ నిధులు తిరిగి పాఠశాలకు వచ్చేలా చూడాలని కోరారు.కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు ఏనుగు అంజిరెడ్డి, వైరు అంజయ్య, కట్ట మోహన్ రెడ్డి, మారేశం, వీరాచారి, పూర్వ విద్యార్థులు సయ్యద్ జాకీర్ అలీ, శంకరాచారి, కృష్ణయ్య, ఖమ్మంపాటి రాములు, గంజి రమేష్, ఏ.ధర్మయ్య, డి.వీరమల్లు, పి.రమేశ్, యు.రామాచారి,ఉషారాణి,సిహెచ్.రమాదేవి, సిహెచ్.విజయలక్ష్మి, కే.పద్మ, ఆర్.శ్రీదేవి, మంజుల,జ్యోతి పాల్గొన్నారు.






# మాజి సిఎం కెసిఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

...మర్రిగూడ మాజి ఎంపిపి అనంత రాజుగౌడ్



**మర్రిగూడ,జనవరి5,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును ఎర్రవెల్లిలోని ఆయన నివాసంలో మాజి మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి,తుంగతుర్తి మాజి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్,పాల్వాయి స్రవంతిలతో మర్యాదపూర్వంగా కలిసి మర్రిగూడ మండలం ఎక్స్ ఎంపిపి అనంత రాజుగౌడ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కెసిఆర్ రాజుగౌడ్‌ను శాలువాతో సన్మానించారు.అనంతరం కేసిఆర్ మాట్లాడుతూ రానున్న సంస్థాగత ఎన్నికల్లో మర్రిగూడ మండలంనుండి పోటీ చేయడానికి బిఆర్ఎస్ పార్టీనుండి తనకు అన్నివిధాల సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చినట్లు మాజి ఎంపిపి అనంత రాజుగౌడ్ తెలిపారు.కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపి ఆయన ఆశీర్వాదం తీసుకున్నట్లు రాజుగౌడ్ తెలిపారు.



# నూతన ఎహెచ్‌ఎస్ఆర్ ట్యాంకు నిర్మాణానికి స్థల పరిశీలన

...ఆర్‌డబ్ల్యూఎస్ సిఈ వెంకటేశ్వర్లు



**మునుగోడు,జనవరి5,ప్రభాతవార్త:** మునుగోడు మండలంలోని రత్తిపల్లి గ్రామంలో మిషన్ భగీరథ మంచినీటి సరఫరాను ఆర్‌డబ్ల్యూఎస్ సిఈ వెంకటేశ్వర్లు ఆదివారం పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలమేరకు మిషన్ భగీరథ రివ్యూలో భాగంగా ఆయన రత్తిపల్లి గ్రామంలో పర్యటించి ప్రతి ఇంటికి మిషన్ భగీరథ మంచినీరు చేరు తున్నాయా లేదా అని విచారణ జరిపారు.ఈ సందర్భంగా వాటర్ స్టోరేజి సమస్యను గుర్తించి కొత్త ఎహెచ్‌ఎస్ఆర్ ట్యాంకు నిర్మాణానికి స్థలాన్ని పరి శీలించారు. గ్రామం ఎగువ ప్రాంతం కావడంవల్ల వాటర్ పూర్తిగా రావక పోవడంతో బ్రిడ్జివద్ద ఉన్న సంపును పరిశీలించి మరొక మోటార్ ద్వారా వాటర్ పంపింగ్ చేసేవిదంగా ప్రతిపాదనలు పంపించి సమస్య పరిష్కారం అయ్యేవిదంగా ప్రయత్నిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో మిషన్ భగీరథ నీళ్ల పూర్తిగా అందుతాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రత్తిపల్లి మాజి సర్పంచ్ మాధగోనిరాజేష్‌గౌడ్,.ఆర్‌డబ్ల్యూఎస్ఏఈ మనిదీప్,తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, జనవరి 5 ప్రభాతవార్త



మండలంలోని చిప్పలపల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో 27వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం నిర్వహించిన హనుమద్గాయత్రి హోమమహోత్సవం, పూజా కార్యక్రమాలలో నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలలో భాగంగా స్వామి వారి అభిషేకములు, విఘ్నేశ్వర పూజ, స్వస్తివాచనం, ధ్వజారోహణం, పంచలోహ విగ్రహ అభిషేకములు, నవగ్రహ, శ్రీసూక్త మన్యుసూక్త సహిత హనుమద్గాయత్రి హోమము, పూర్ణాహుతి,దాతల సహకారంతో అన్నదానం కార్యక్రమాలు గురుస్వామి సాగి శైలేంద్రకుమార్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ సాగర్ రెడ్డి, ఎమ్మెల్యే మరియు ప్రజాప్రతినిధులను, నాయకులను ఘనంగా సన్మానించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య, వడ్డె భూపాల్ రెడ్డి, రేగట్టె నర్సింహ్మారెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి,జెరిపోతుల భరత్, సత్యనారాయణ, బండ అంజిరెడ్డి, బత్తిని రాంబాబు, భీంరెడ్డి మల్లారెడ్డి,సంగం భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే వేముల

నార్కట్‌పల్లి, జనవరి 5 ప్రభాతవార్త



ఇటీవలి పలు కారణాల వల్ల బాధిత కుటుంబాలను నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం పరామర్శించి ధైర్యాన్ని కల్పించారు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం.మండలంలోని చిన్నతుమ్మలగూడెం గ్రామంలో ఇటీవలి రోడ్డు ప్రమాదానికి గురై గాయాలకు చికిత్స పొందుతూ ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న వస్కుల నర్సింహ్మను పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అనారోగ్యంతో మృతి చెందిన మాజీ వార్డు సభ్యులు కొల్లు భిక్షం రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు.అనారోగ్యంతో మరణించిన గ్రామానికి చెందిన కొంతం భారతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.

## హిందుత్వ భావజాలాలను పెంపొందించడానికి కృషి చేస్తాం

నార్కట్‌పల్లి, జనవరి 5 ప్రభాతవార్త

నేటి యువతకు హిందుత్వ భావ జాలాలను సూచించే ఎన్నో పుస్తకాలను, సాహిత్యాన్ని ముందు భవిష్యత్తులో ముద్రించి మార్గదర్శకం చేసే విధంగా కృషి చేస్తానని ఆంజనేయ గురుస్వామి నడింపల్లి శ్రవణ్ గురుస్వామి అన్నారు. ఆదివారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ ప్రసన్నాంజ నేయస్వామి దేవాలయంలో నిర్వహించిన హనుమాన్ స్వాముల ఇరుముడి కార్యక్రమంలో ఆయన పాల్గొని తాను ముద్రించిన శ్రీ మద్దిమడుగు అభయాంజనేయ స్వామి పూజా విధానం, హనుమాన్ చాలీసా, దండకం, భజన కీర్తనల పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండెపూడి జానకిరామశర్మ, పట్టణ నాయకులు, కుల పెద్దలు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.



## విక్టరీ వెంకటేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన " నేస్తం" సభ్యులు

నార్కట్‌పల్లి, జనవరి 5 ప్రభాతవార్త



సినీ హీరో విక్టరీ వెంకటేష్‌ను కలిసిన నార్కట్‌పల్లి "నేస్తం" స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డా॥టి.జి.లింగం గౌడ్, ఆ సంస్థ తమిళనాడు ఇంచార్జ్ గండి సృజన్ లు మర్యాదపూర్వకంగా కలుసుకుని నూతన ఆంగ్ల సంవత్స శుభాకాంక్షలు తెలిపి సంస్థ కరపత్రాన్ని అందించి వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు.ఈ సందర్భంగా తెలుగు ప్రజలందరికీ నటుడు వెంకటేశ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## యువత క్రీడల్లో ముందుండాలి - మాజి వైస్ ఎంపిపి కల్లూరి

నార్కట్‌పల్లి, జనవరి 5 ప్రభాతవార్త



క్రీడలు యువతకు ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని అందిస్తాయని, ప్రతి ఒక్కరూ క్రీడల్లో ముందుండాలని నార్కట్‌పల్లి మాజి వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి సూచించారు. ఆదివారం మడలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో జరుగు తున్న నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంటులకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయి క్రీడాకారులను ఉత్తేజపరిచారు.యల్లారెడ్డిగూడెం ఇందిరమ్మ కాలనీకి చెందిన రెబల్ టీంకు ఆయన టీషర్ట్సు అందజేశారు. టోర్నమెంటులో గెలిచి ఊరికి మంచి పేరు తేవాలని వారితో మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు దండు రవి, బొల్లెద్దు సైదులు, దండు శ్రీను, దండు శంకరయ్య, మాదగోని సైదులు, బొద్దుపల్లి శంకరయ్య, యూత్ సభ్యులు ఇంద్రకంటి శ్రీను, దండు జయరాం, ఇంద్రకంటి శ్రీను, దండు జయరాం, ఇంద్రకంటి సేరేష్, చింటు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

నార్కట్‌పల్లి, జనవరి 5 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ మండల అధ్యక్షుడు గద్దపాటి రమేష్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన 29 గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు ఆదివారం నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంను కలుసుకుని నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.తమ ఎన్నికకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కట్ల రాజేందర్‌కు డాక్టరేట్

నర్సంపేట, జనవరి 5, ప్రభాతవార్త

మండలంలోని బాంజిపేట గ్రామానికి చెందిన కట్ల రాజేందర్‌కు కాకతీయ యూనివర్సిటి డాక్టరేట్ ప్రకటించింది. రాజేందర్ చైతన్య డీమ్డ్ టుబి యూనివర్సిటి హైదరాబాద్‌లో మెకానికల్ డిపార్ట్మెంట్ అండ్ సీడీ ఈటీపీ ఆపరేషన్స్ లో పని చేస్తున్నారు. ఆయన మెకానికల్ క్యారెక్టరైజేషన్ అండ్ ఆప్టిమైజేషన్ ఆఫ్ మెటల్ మ్యాట్రిక్ కంపోసిట్స్‌లో గైడ్ కే.ఈశ్వరయ్య ఆధ్వర్యంలో పరిశోధనాత్మక విశ్లేషనాన్ని సమర్పించగా ఆయనకు డాక్టరేట్ లభించింది.




## డబుల్ బెడ్ రూం ఇండ్లను వెంటనే పూర్తి చేసి పేదలకు ఇవ్వాలి

సీపీఐ(ఎం) మండల సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి



**చిట్యాల రూరల్, జనవరి 05, ప్రభాతవార్త :** గుండ్రాంపల్లిలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి పేదలకు ఇవ్వాలని సీపీఐ(ఎం) చిట్యాల మండల సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆయన ఆపార్టీ నాయకులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడేళ్ల క్రితం రూ. 286.24 లక్షలతో నాటి ప్రభుత్వం 56 ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించినా నేటికీ పూర్తి చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. జిల్లా మంత్రి, స్థానిక ఎమ్మెల్యే స్పందించి పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయించి, పేదలకు పంపిణీ చేసేలా అధికారులను ఆదేశించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ గ్రామశాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య, సీనియర్ నాయకులు ఎండీ జహంగీర్, జోగు లక్ష్మయ్య, పిన్నింటి నారాయణరెడ్డి, కూరాకుల అంజయ్య, రత్నం యాదయ్య, బుస్సు అశోక్, ఎండీ మైదిన్, గరిషె వెంకటేష్, సర్గాల అశోక్, అంబాల శేఖర్, బుస్సు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గ్రామీణ యువత ముందుండాలి

ఎంపీఎల్ పరిశ్రమ వీపీ అజయ్ కుమార్



**చిట్యాల రూరల్, జనవరి 05, ప్రభాతవార్త :** క్రీడల్లో గ్రామీణ యువత ముందుండాలని ఎంపీఎల్ పరిశ్రమ వీపీ అజయ్ కుమార్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో నిర్వహిస్తున్న చిట్యాల ప్రీమియర్ లీగ్ 4 క్రికెట్ టోర్నమెంటును ఆపరిశ్రమ జీఎం సదన్ బాబు, పాటి దివాకర్ రెడ్డితో కలిసి ఆయన ఆదివారం ప్రారంభించారు. క్రీడాకారులతో కలిసి వారు కొద్దిసేపు బ్యాటింగ్ చేసి ఉత్సాహపరిచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఇలాంటి టోర్నమెంటులు ఎంతగానో దోహద పడుతాయన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడలు ఆడాలని, క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసంతో పాటు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వట్టిమర్తి గ్రామ మాజీ ఉప సర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్, వినయ్ రెడ్డి, రాహుల్, ఆసీఫ్, ఖలీల్, జాల రమేష్, మోయిన్, శివ, స్వామి, పురుషోత్తం, వేణు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మిస్తున్న తాత్కాలిక ఏ ఎన్ సి భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి






*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 5*

ఆదివారం అయన నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆంటినేటల్ పరీక్షల తాత్కాలిక భవన పనుల నిర్మాణానికి పూజ చేశారు. గర్భస్థ పరీక్షల నిమిత్తం ప్రతిరోజు ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలు , అంతేకాక ప్రసవానికి ముందు ఆసుపత్రిలో చేరే వారు, వారి సహాయకులకు అనువుగా ఉండేందుకుగాను తాత్కాలికంగా ఈ కేంద్రం నిర్మాణాన్ని చేపట్టి నట్లు తెలిపారు. ఈ నిర్మాణాన్ని నాణ్యతగా చేపట్టాలని ,అంతేకాక సాధ్యమైనంత త్వరగా నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆయన ఆదే శించారు.అనంతరం మంత్రి ఆసుపత్రిలోని పలు వార్డులను, విభాగాలను పరిశీలించారు. పోస్ట్ నేటల్ వార్డు ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు .అలాగే పోస్ట్ నేటల్ వార్డులో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏ సి లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రసవం తర్వాత తల్లి ,బిడ్డల సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలు ,ఇతర అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు ఈ వార్డు ఉపయోగపడుతుందని చెప్పారు. ఇందులో భాగంగా అవసరమైన సౌకర్యాలను కల్పించాలని అన్నారు. ఆస్పత్రిలో పనిచేసే పలువురు డాక్టర్లు,స్టాఫ్ నర్సులు, సిబ్బంది ఇతర ప్రాంతాలలో డిప్రెషన్ పై పని చేస్తున్నారని తెలుసుకున్న మంత్రి ఆస్పత్రి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆస్పత్రిలోనే పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గైనిక్, జనరల్ సర్జన్, స్టాఫ్ నర్సుల కొరతను తీరుస్తామని ఆయన ఆసుపత్రి యాజమాన్యానికి తెలిపారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మంచి సేవలను అందించిన బెస్ట్ డాక్టర్ కు ప్రతినెల 15000 రూపాయల పారితోషకం ఇచ్చే విధంగా ఇది వరకే ప్రక టించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఎంహెచ్ఓ డాక్టర్ పోట్ల శ్రీనివాస్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిజిహెచ్ ఇన్చార్జి సూపరింటిండెంట్ డాక్టర్ నగేష్, డాక్టర్ వందన,డాక్టర్ స్వరూపా రాణి, తదితరులు ఉన్నారు. అనంతరం మంత్రి స్థానిక ఐటిఐ లో నిర్మాణంలో ఉన్న ఏటీసీ కేంద్రాన్ని తనిఖీ చేశారు

# క్యాంప్ కార్యాలయంలో చెక్కుల పంపిణీ

*మునగాల జనవరి 5 ప్రభాతవార్త*



కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ కళ్యాణ్ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల .జైపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులయి దరఖాస్తులు చేసుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందు తాయి అన్నారు. మండలంలో గతంలో దరఖాస్తులు చేసుకున్న సీఎం రిలీఫ్ , కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే నలమాద.ఉత్తం పద్మావతి చేతుల మీదుగా అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి. వెంకటేశ్వర్లు కాంగ్రెస్ నాయకులు గారిణే. శ్రీధర్ ఉప్పుల జానకి రెడ్డి,కొంపెల్లి.వీరబాబు గన్న నరసింహా రావు, వెంకటేశ్వర్లు, పనస విజయ్, తదితరులు పాల్గొన్నారు

# నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం

*కోదాడ, జనవరి 5,ప్రభాతవార్త:*



నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం అని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మొలుగూరి గోపయ్య తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని కూచిపూడి గ్రామానికి చెందిన శెట్టి నాంచారయ్య వ్యవసాయ క్షేత్రంలో ప్రస్తుత రబీ సీజన్ లో ఒక అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేపట్టడంతో సహజ సిద్ద పద్ధతి లో జీవామృతం తయారు చేసిన అనంతరం ఆయన రైతులతో మాట్లాడారు. వరి సాగులో ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండానే మనకు అందుబాటులో ఉన్న సహజ సిద్ద పద్ధతులు పాటించి సాగు చేయవచన్నారు. నేల సారం పెరగాలంటే ద్రవ జీవామృతం, ఘన జీవామృతం, వాడాలన్నారు. చీడ, పీడల నివారణకు నీమాస్త్రం, వేప గింజల ద్రావణం, ఆవు మూత్రం పేడ కాషాయం పిచికారీ చేస్తే ఎలాంటి పెట్టుబడులు లేకుండానే సమర్థవంతంగా నివారించవచ్చన్నారు. మనతో పాటు మన భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు శెట్టి నాంచారయ్య, శెట్టి నరేష్, తులసి నాయక్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక

*ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)*

నడిగూడెం మండలంలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన లంజపల్లి సైదులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి సమక్షంలో క్యాంపు కార్యాలయం నందు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ గ్రామంలో పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసి డెంట్ గుండు శ్రీనివాస్, నడిగూడెం పిఎసిఎస్ చైర్మన్ కొల్లు రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లపు శ్రీనివాస్, గుండు లింగరాజ్, శ్రీరాముల శ్రీనివాస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పెరిక కులస్తులంతా ఐక్యంగా ఉండాలి

*కోదాడ, జనవరి 5,ప్రభాతవార్త:*



పెరిక కులస్తులంతా ఐక్యంగా ఉండి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పలువురు పెరిక సంఘం రాష్ట్ర నాయకులు అన్నారు. ఆదివారం స్థానిక పెరిక హాస్టల్ కు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు హసనాబాద రాజేష్ గౌరవ అధ్యక్షులు పాయిలి కోటేశ్వరరావు లకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిక కులస్తులంతా ఐక్యంగా ఉండి ఒక తాటిపై నిలబడి ఎన్నిక లేకుండా ఏకగ్రీవంగా ఎన్ను కున్నందుకు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం పెరిక హాస్టల్ అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పెరిక సంఘం నాయకులు కృష్ణా, ప్రభాకర్, రామినేని శ్రీను, బొలిశెట్టి కృష్ణయ్య, పత్తిపాక జనార్ధన్, రామినేని సత్యనారాయణ, వనం నాగేశ్వరరావు, కేయస్ రావు, బచ్చు శ్రీను, బత్తిని కృష్ణ,బుడిగం కిరణ్, జయరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి

*నడిగూడెం, జనవరి 5, ప్రభాతవార్త*



నడిగూడెం మండలంలోని కోడిపుంజులగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల వివరాల యాప్ సర్వే పూర్తయిందని పంచాయతీ కార్యదర్శి పృధ్వి తెలిపారు.ప్రజా పాలనలో గ్రామానికి చెందిన 414 మంది ఇందిరమ్మ ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకోగా 407 మంది ఇందిరమ్మ ఇళ్ల యాప్ వివరాలు నమోదు పూర్తి చేసామన్నారు.7 గురి వేరే గ్రామానికి చెందిన వారి వివరాలు మా గ్రామంలో అప్లోడ్ అయ్యాయి అని వాటి వివరాలను పై అధికారులకు తెలిపామన్నారు.కోడిపుంజులగూడెం గ్రామానికి సంబంధించి సర్వే పూర్తయిందన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

### ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ,జనవరి 5, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు కృషి చేయాలని స్థానిక శాసన సభ్యురాలు నలమాల పద్మావతి రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో టిపిటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ బడులను ఉపాధ్యాయులు బలోపేతం చేయటానికి కృషి చేయాలని కోరారు. టిపిటిఎఫ్ సూర్యాపేట జిల్లా శాఖ అధ్యక్షులు రాపర్తి రామ నర్సయ్య, రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్. బిక్షంలు మాట్లాడుతూ బాధ్యతలకు నిలబడుతూ, ఉపాధ్యాయ సమస్యలు, హక్కుల సాధనకోసం పోరా డుతూ సంఘం ముందుంటుందనితెలిపారు. ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని పిఆర్సి అమలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, 317 జీవో సమస్యలను పరిష్కరించాలని, విద్యారంగ అభివృద్ధికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ సంఘం జిల్లా నాయకులు ఏ. హనుమంతరావు, కైలాసం వెంకటేశ్వర్లు, బడుగుల సైదులు, కొల్లు శ్రీనివాసరావు, మల్లెబోయిన సత్యనారాయణ, సీనియర్ నాయకులు జే ఆర్ కే మూర్తి, డిఎన్ స్వామి పాల్గొన్నారు.

# గురుకుల 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం




**చిలుకూరు 5 ప్రభాతవార్త** కార్పొరేటు స్థాయిలో విద్యనందు కోవాలనుకునే వారికి గురుకులాలు గొప్ప వరం లాంటివని గురుకులాల పాఠశాల ప్రిన్సిపాల్ దున్న వెంకటేశ్వర్లు అన్నారు 2005 2006 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరి స్తున్నట్లు తెలిపారు ప్రవేశ పరీక్షకు ఫిబ్రవరి 23న ఉదయం 11 గంటల నుండి ఒంటి గంట వరకు ఉంటుందని తెలిపారు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు

# రైతు భరోసా కొరకు రైతులు మళ్లీ అప్లై చేసుకోవాలనడం సరైనది కాదు:

## కోమటిరెడ్డి చంద్రారెడ్డి

*బీబీనగర్ జనవరి 5, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం గత వానాకాలం, యాసంగి పంటలకు ఎకరాకు 7500/ రూపాయలు ఇస్తానన్న వాగ్దానాన్ని పక్కనపెట్టి రైతులు మళ్లీ అప్లై చేసుకోవాలనడం సరైనది కాదని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వెంకిర్యాల గ్రామంలో ఆదివారం రైతు సంఘం సభ్యత్వం చేర్పించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా లబ్దిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేసి ఇవ్వాలన్నారు. ప్రభుత్వం దగ్గర రాష్ట్రంలోని రైతుల వివరాలు ఉన్నప్పటికీ మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని అనడం కాలయాపన చేసేందుకు దారి తీస్తుందన్నారు. వ్యవసాయ అధికారుల వద్ద వ్యవసాయ యోగ్యమైన భూముల వివరాలు ఉండగా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అనడం లబ్ధిదారులను తగ్గించేందుకు జరిగే కుట్రలో భాగమే అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రైతు భరోసా జనవరి 26న చెల్లించాలన్నారు. రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలన్నారు. మూసీ ప్రక్షాళనలో భాగంగా మక్త అనంతారం పై భాగంలో సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసి నీటిని శుద్ధి చేయాలన్నారు. నవంబర్ 8న సంగెం బహిరంగ సభలో మాట్లాడిన విధంగా ముఖ్యమంత్రి వెంటనే పనులు ప్రారంభించి మూసీ నదిలో స్వచ్ఛమైన నీటిని పారించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని ఖిభూభారతిఖి ఖి2024ఖి గా పేరు మార్పు చేసిన చట్టాన్ని గవర్నర్ ఆమోదించి, గజిట్ ప్రకటించిన తర్వాత ఈ చట్టానికి రూల్స్ రూపొందించాల్సి యున్నది. ఇందులో సాగుదారుల హక్కులు నమోదు చేస్తామని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించినప్పటికీ భూభారతి చట్టంలోని 23 సెక్షన్లలో ఎక్కడా పేర్కొనలేదన్నారు. సాదా బైనామాలను 2023 డిసెంబర్ 9 కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేనాటి వరకు వచ్చిన దరఖాస్తులను ఆమోదించాలన్నారు. అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేయాలన్నారు. ప్రభుత్వ భూములను సాగు చేస్తున్న పేదలకు పట్టాలు ఇవ్వాలన్నారు. దేవాదాయ, ధర్మాదాయ, వక్ఫ్ భూములను సాగు చేస్తున్న సాగుదారుల పేర్లు రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చింతల సుబ్బారెడ్డి, నాయకులు బోయిని బాలయ్య, గడగోటి వెంకటేశం, ఆరె లింగం, మార్త బిక్షపతి, చెరుకు గణేష్, మార్త భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# అర్ధనగ్న నిరసన తెలిపిన హమాలీ కార్మికులు

### నేడు జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

## ఏఐటీయూసీ జిల్లా కమిటీ

*భువనగిరి రూరల్ జనవరి 5 ప్రభాతవార్త :*

సివిల్ సప్లై హమాలీ కార్మికులకు పెంచిన కూలీ రెట్ల జీ. ఓ ను తక్షణమే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ అన్నారు. ఆదివారం సివిల్ సప్లయి హమాలీస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో పెంచిన కూలి రేట్ల జి.ఓ ను విడుదల చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న నిరవధిక సమ్మె 5వ రోజు యధావిధిగా కొనసాగింది. ఈ సందర్భంగా భువనగిరి ఎం.ఎల్.ఎస్ గోడౌన్ వద్ద ప్రభుత్వ తీరుకు నిరసనగా హమాలీ కార్మికులు అర్ధనగ్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ అక్టోబర్ 2024 లో సివిల్ సప్లయి కమిషనర్, ఏఐటీయూసీ నాయకుల సమీక్షలో జరిగిన చర్చలకు సంబంధించిన జీవో కాపీ విడుదల చేయడంలో ప్రభుత్వం, సివిల్ సప్లయి కమిషనర్ పూర్తిగా విఫలం అయ్యారని ఆయన ఆరోపించారు. 5 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు సమ్మె చేస్తున్నప్పటికీ కమిషనర్ కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పెంచిన కూలి రేట్ల జీవోను విడుదల చేయమంటే సమ్మెను అణిచివేయడానికి అనేక రకాలుగా అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జి. ఓ విడుదల చేసే వరకు సమ్మె ఎడవిడిగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. జీవో విడుదలపై నేడు కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న హమాలీలు, స్వీపర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, సివిల్ సప్లయి హమాలి యూనియన్ భువనగిరి పాయింట్ అధ్యక్షులు గౌరవంతుల శ్రీనివాస్, నాయకులు ముదిగొండ బస్వయ్య, పిన్నం జగన్, ముదుగుల స్వామి, మామిండ్ల సత్యనారాయణ, బొజ్జ గణేష్, చంద్రయ్య, పాండరి, కిష్టయ్య, పరశురాములు, రాజు, స్వామి, నర్సింహా, నరేష్, స్వీపర్లు శాంతమ్మ, అంజమ్మ, శారద, శోభ తదితరులు పాల్గొన్నారు.



# ప్రీమియర్ లీగ్ 6 క్రికెట్ పోటీలను ప్రారంభించిన శ్యామ్ గౌడ్


*బీబీనగర్ జనవరి 5, ప్రభాతవార్త:*

మండలంలోని వెంకిర్యాల గ్రామంలో నిర్వహిస్తున్న వెంకిర్యాల ప్రీమియర్ లీగ్ 6 క్రికెట్ పోటీలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు జెర్సీలను అందచేసి అనంతరం మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని అన్నారు. ప్రతి సంవత్సరం ఈ పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. యువత చెడుమార్గం వైపు వెళ్లకుండా ఇలాంటి క్రీడా పోటీలలో పాల్గొనడం ద్వారా యువతకు ఆదర్శంగా ఉండాలని కోరారు.. క్రీడ లో పాల్గొనే ప్రతి ఒక్కరికి జెర్సీ టీ షర్ట్ బహుకరించినందున వెంకిర్యాల గ్రామ యువకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో వెల్లంకి హర్షవర్దన్ రెడ్డి,చెరుకు అచ్చయ్య గౌడ్,గౌటి మల్లికార్జున్,చింతల శ్రీనివాస్ రెడ్డి నాశ బోయిన భాను,ఇటికాల నవీన్,జవాజి సునీల్,కొండూరి మల్లేష్,కొండూరి వెంకటేష్ ,ఎల్లాల బాలరాజు గౌడ్,చెరుకు కుమార్ గౌడ్ ,చెరుకు కృష్ణ గౌడ్ ఆర్గనైజర్స్ చెరుకు అఖిల్ గౌడ్ ,చెరుకు లక్ష్మణ్ గౌడ్, టంగుటూరి నరసింహ ,చిన్నరాముల మహేష్, చెరుకు మహేష్,చింతల సుమన్ తదితరులు పాల్గొన్నారు.






భువనగిరి వార్త



# చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలి

*అడ్డగూడూరు, జనవరి 5, ప్రభాత వార్త:*

చట్టసభలో బీసీలకు 50 రిజర్వేషన్ కల్పించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం సబ్ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆదివారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్య 77 ఏండ్లు దాటినా బీసీలు ఇంకా పేదరికం, ఆకలి, నిరుద్యోగం, నయవంచన, దోపిడీకి గురవుతున్నారని..ఇంకా 27 కులాలు సంచారజాతులుగా జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న స్థానిక, మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాలలో బీసీలు పోటీ చేసి తమ సత్తా చాటాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి తుప్పతి బీరప్ప, జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండల ఇంచార్జి పూజారి సైదులు, బాలెంల మల్లయ్య, పనికెర సత్యనారాయణ, తుప్పతి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్య మంత్రి సహాయనిధి పేదల పాలిట వరం

*వలిగొండ జనవరి 5 ప్రభాత వార్త :*

ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరమని, నిరుపేదలు అనారోగ్యానికి గురి అయితే చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి డబ్బులు మంజూరు చేసి పేదల ఆరోగ్యాన్ని కాపాడడం జరుగుతున్నందున పేద ప్రజల పాలిట వరంగా మారిందని అన్నారు. మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన దేవరపల్లి ధనమ్మ అనారోగ్యానికి గురి అయ్యి నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 5 లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కును ఆదివారం భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి బాధితురాలు కుటుంబ సభ్యులకు అందజేశారు.



# మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ

*అడ్డగూడూరు, జనవరి 5 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని చౌళ్ళరామారం స్టేజి వద్ద మిషన్ భగీరథ పైపులైన్ లీకై గత మూడు రోజులుగా నీరు పారుతూ ఆ ప్రాంతంలో ఉన్న బేడ బుడగ జంగాల కాలనీలో ఉన్న ఇండ్ల సమీపంలో నీరంతా నిలిచింది. తమ గుడిసెల్లోకి నీరు వస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నామని సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.



# యాదవుల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తాం

**- క్యాలెండర్ అవిష్కరించిన బాలరాజుయాదవ్, డాక్టర్ రమాదేవివెంకట్‌యాదవ్**

*మిర్యాలగూడ, జనవరి 5 ప్రభాతవార్త*





యాదవుల సామాజిక, రాజకీయ, అర్థిక, విద్యాభివృద్ధితో పాటు సమగ్రాభివృద్ధి సహకార సంఘం మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్ అన్నారు.అఖిలభారత యాదవ సంఘం క్యాలెండర్ -2025 రూపకర్త జంగా లక్ష్మణ్‌యాదవ్ రూపొందించిన క్యాలెండర్‌ను యాదవ రాష్ట్ర విద్యావంతులవేదికకో-అర్డినేటర్ డాక్టర్ రమా దేవివెంకట్‌యాదవ్‌తో కలిసి స్థానిక యాదవ భవన్‌లో అదివారం అవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమాదేవివెంకట్‌యాదవ్, బాలరాజులు మాట్లాడుతూ యాదవులందరూ సామాజికంగా కులవృత్తిని నమ్ముకుంటూ జాతి సమగ్రత కొరకు విద్య, రాజకీయ, అర్థిక చైతన్యం కొరకు పనిచేస్తూ పరోపకారమే ధ్యేయంగామసులుకునే యాదవ సంఘపటిష్టత కొరకు కృషి చేస్తామన్నారు. బిసి కులాల్లో అత్యంత సౌమ్యవంతులైన యాదవ సోదరులందరూ పరోపకారంతో, సామాజికస్పృహతో సమాజ సేవ చేస్తూ సామాజికంగా అన్ని రంగాల్లో ఐక్యతతో ముందుండాలన్నారు. విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో తమకు లభించిన అవకాశాలనుసంఘ అభివృద్ధికి ఉపయోగపడేలా చూడాలన్నారు. యాదవ సంఘం క్యాలెండర్ రూపకల్పనలో కీలకపాత్ర పోషించిన లక్ష్మణ్‌యాదవ్ సంఘ పటిష్టతకు వారదిగా పనిచేస్తున్నారన్నారు. యాదవ సంఘం మేధావులు, విద్యావంతులు, వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న వారిని సమీకరించుకుంటూ సమన్వయం చేసుకొని సంఘపటిష్టతతో పాటు పేద విద్యార్థులకు తమవంతు సహకారం అందించేలా కృషి చేస్తామన్నారు. అనంతరం రాష్ట్ర నాయకులు పగడి రామలింగయ్యయాదవ్ మాట్లాడుతూపట్టణంలోని యాదవ సంఘం నిర్మాణానికి నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్‌రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కట్టెబోయిన శ్రీనివాస్, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, బిఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, కౌన్సిలర్లు మల్గం రమేష్, చల్లా నాగమ్మవెంకన్నయాదవ్,నాయకులు చిమట మదార్, డివిఅర్‌యాదవ్, నడ్డి శివకుమార్‌యాదవ్, దారం మల్లేష్, గంగుల బిక్షంయాదవ్,పెద్దబోయిన వెంకటరమణ, కంచుగంట్ల లింగయ్య, చిమట శ్రీనివాస్‌యాదవ్, పుట్టపాక శ్రీనివాస్‌యాదవ్,వీరస్వామి, జంగిలి రవికుమార్, జవ్వాజి సత్యనారాయణ, చిలుకల మురళీయాదవ్, చిర్ర మల్లేష్‌యాదవ్, జొన్నలగడ్డ సాయియాదవ్(పెద్దగొల్ల)లింగరాజు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

**-కెఎన్‌పిఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి భూరం అభినవ్**

*మిర్యాలగూడ, జనవరి 5 ప్రభాతవార్త*

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని కుల నిర్మూలన పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి భూరం అభినవ్ అన్నారు. అదివారం జనవిజ్ఞానవేదికప్రోగ్రెసిస్, సమూహరైటర్స్‌ఫోరం ప్రజా సంఘాల అధ్వర్యంలో సామాజికవేత్త డాక్టర్ రాజు అధ్యక్షతన 75ఏళ్ల భారత రాజ్యాంగం సవాళ్లు అనే అంశంపైచర్చా వేదిక స్థానిక బిసిభవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అర్థం చేసుకునే విధానంలో మనిషి మనిషికి తేడాలు ఉన్నాయని,సరైన విధానంలో అలోచించినట్లయితే రాజ్యాంగం అందరికి సమన్యాయాన్ని కల్పించిందన్నారు. జనవిజ్ఞానవేదిక నాయకులు డాక్టర్ మువ్వా రామారావు, విద్యావంతులవేదికఅంబటి నాగయ్యలు మాట్లాడుతూ అన్ని వర్గాలకు



అభివృద్ధి సంక్షేమం కోరుతూ డాక్టర్ బిఅర్ అంబేద్కర్ రచించి రాజ్యాంగానే ప్రజలు అమోదించాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమూహ రైటర్స్‌ఫోరం ఉమ్మడి జిల్లా కన్వీనర్ కస్తూరి ప్రభాకర్, జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, భారత్ బచావో జిల్లా అధ్యక్షురాలు ఉదయ, రెమడాల పరుశురాం, జనవిజ్ఞానవేదిక రాష్ట్ర ప్రధానకార్యదర్శి కందుకూరి సుదర్శన్, కొండల్‌రెడ్డి, కోల శ్రీనివాస్, డిటిఎఫ్ గణేష్, మౌజంహుస్సేన్, డాక్టర్ సాహితీ,అరుణ, సుజాత, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వైజ్ఞానిక సదస్సుకు "ఆల్ఫా" విద్యార్థులు

**అలరించిన ప్రదర్శనలు ,అభినందించిన ప్రముఖులు.**

*త్రిపురారం. ప్రభాతవార్త:*

నల్గొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 3 నుండి 4 వరకు రాజ్య స్టారియా బాల్ వైజ్ఞానిక ప్రదర్శన(ళిళీతీజుశి)20242025 లో త్రిపురారం మండల కేంద్రానికి చెందిన ఆల్ఫా ఉన్నత పాఠశాల విద్యార్థులు వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ప్రదర్శనలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎంఎ సలీం తెలిపారు. ఆదివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ పాఠశాలకు చెందిన ఏ. సౌమ్య ట్రాన్స్పోర్టేషన్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో, కే సునైనా బెస్ట్ మేనేజ్మెంట్ విభాగంలో చక్కని ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించినట్లు ఆయన తెలిపారు. ఈనెల 7 నుండి 9 వరకు మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక సదస్సుకు ఎంపికై అందులో తమ ప్రతిభను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా నేచురల్ ఫార్మింగ్ విభాగంలో ఎస్ కే. సమీర్, మహాదేవ్ రెడ్డి, అనీష్ వర్మ లతోపాటు మ్యాథ్స్ పార్క్ విభాగంలో జే. యాక్షిత, వేదాంతలు ద్వితీయ బహుమతి సాధించినట్లు తెలిపారు. జిల్లా స్థాయి వైజ్ఞానిక సదస్సులో అత్యుత్తమ ప్రతి భ కనపరిచి ఆహుతులను, అతిథులను అలరించిన ఆల్ఫా విద్యార్థులను శాసనమండలి



చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖా ధికారి బొల్లారం బిక్షపతి అభినందించి ప్రశంసా పత్రాలను మెమో ం టోలను అందజేశారు. పాఠశాల యాజమాన్యం ప్రోత్సాహంతో సైన్స్ టీచర్స్ జి ప్రమోద్ కుమార్, ఎస్ డి. రిజ్వానాల ఆధ్వర్యంలో ప్రత్యేకమైన శిక్షణ పొందిన విద్యార్థులు తమ ప్రతిభతో పాఠశాల పేరు ప్రతిష్టలను రాష్ట్రస్థాయిలో నిలపడం అభినందనీయమన్నారు. విద్యార్థులు విద్యతోపాటు తమ తల్లిదండ్రుల ప్రోత్సహముతో, ఉపాధ్యాయుల ప్రత్యేక చొరవతో తమ అభిరుచు లకను గుణంగా శాస్త్ర సాంకేతిక దృక్పథంతో స్వ శక్తితో తమ మేధస్సుకు పదును పెట్టి వైజ్ఞానిక సదస్సులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఫా తి మున్నిసా బేగం, ప్రధానోపాధ్యాయులు ఎం. ఏ సలీం, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# పద్మశాలి సంఘం క్యాలెండర్ అవిష్కరణ

*మిర్యాలగూడ, జనవరి 5 ప్రభాతవార్త*

మిర్యాలగూడ నియోజకవర్గ పద్మశాలి సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను అదివారం మిర్యాలగూడలోని మార్కొండేయ ఫంక్షన్‌హాల్‌లోఅవిష్కరించారు. పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు రాపోలు వెంకటేశ్వర్లు అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్, మాజీ చైర్మన్ మార్కండేయ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మారం శ్రీనివాస్, డాక్టర్లు అశోక్‌కుమార్, మణిరత్నం, కార్యనిర్వహక అధ్యక్షులు ప్రసాద్, కన్వీనర్ కొంగరి నారాయణ, జిల్లా లక్ష్మినారాయణ,మీడియా ప్రచార కార్యదర్శి రావిరాల శ్రీనివాస్, బ్రహ్మం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.






# అర్హులకే డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను ఇవ్వాలి: సిపిఎం

*మిర్యాలగూడ, జనవరి 5 ప్రభాతవార్త*



అర్హులైన పేదలకు డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్ అన్నారు. అదివారం జిల్లా కార్యవర్గసభ్యుడు వెంకటేశ్వర్లుతో కలిసి మిర్యాలగూడ మండలం అలగడప, కొత్తగూడెం, లావుడితండాలలో అసంపూర్తిగా ఉన్న డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లనుపరిశీలించి మాట్లాడారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణంలో గత ప్రభుత్వం విఫలమైందని, అసంపూర్తి పనులు పూర్తి చేసి అర్హులైన పేదలకు ఇండ్లుఇవ్వాలన్నారు. 90శాతం పూర్తయిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం లేని వారికి స్థలంకేటాయించి నిర్మాణానికి రూ.10లక్షలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రవినాయక్, నాగేంద్రప్రసాద్, గోవింద్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి,పట్టేటి వెంకటయ్య, పాపయ్య, శ్రీను, నారాయణ, పూసపాటి సైదులు, జిట్టాంగి సైదులు, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

# రాంగ్ రూట్ లో వెళుతున్న లైట్ వెయిట్ బ్రిక్స్ ఇండస్ట్రీకి చెందిన వాహనాలు

*:మాడుగులపల్లి, జనవరి 05 ప్రభాతవార్త.*



మాడుగులపల్లి మండలంలోని కుక్కడం గ్రామం వద్ద, నార్కెట్ పల్లి అద్దంకి జాతీయ రహదారిపై, కుక్కడం గ్రామ బస్టాండ్ వద్ద, పెద్ద దేవులపల్లి రోడ్ నుండి విశాఖ ఇండస్ట్రీ కి, లైట్ వెయిట్ బ్రిక్స్ ఇండస్ట్రీ కి, చెందిన భారీ వాహనాలు, లోడ్ తో వెళుతున్న లారీలు, ట్యాంకర్ లు, ఇలా, రాంగ్ రూట్ లో హైవె పైకి,రావడం వలన మిర్యాలగూడ నుండి నల్లగొండ వైపుకు వెల్లే వాహనాలు ప్రమాదాలు జరిగే అవకాశముంద ని, దీనివలన ఈ ప్రదేశం లో హైవే పై ట్రాఫిక్ నిలిచి వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు, ప్రమాదాలకు గురవుతున్నందున, బ్రిక్స్ ఇండస్ట్రీ నుండి వచ్చే వాహనాలు.. రాంగ్ రూట్ లో కాకుండా. నేరుగా వెల్లి యూ టర్న్ వద్ద నుండి వచ్చినట్లయితే ప్రమాదాలను నివారించవచ్చని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రమాదాలకు కేవలం ఇండస్ట్రీ వాహనాలు, రాంగ్ రూట్ ప్రయాణమేనని, అందుకు వారు సహకరించి. ప్రమాదాల నివారణకు సహకరించాలని, అందుకు హైవే అతారీటి వారు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, అవగాహన కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# బోరెడ్డి సంతోష్ రెడ్డి ని పరామర్శించిన మాజీమంత్రి

*తుర్కపల్లి , జనవరి 5 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిఎ బోరెడ్డి సంతోష్ రెడ్డి తండ్రి బోరెడ్డి సంజీవరెడ్డి మరణించడంతో ఆయన కుటుంబాన్ని ఆదివారం మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారౌ ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి, సీనియర్ జర్నలిస్టు దుగ్యాల రవికుమార్ పాల్గొన్నారు

# తిరుమలగిరిలో బస్ డిపో సాధన కోసం సబ్బండ కులాల నిరాహార దీక్ష

. తిరుమలగిరి జనవరి 5 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండల కేంద్రంలో వెంటనే బస్ డిపో ఏర్పాటు చేయాలని. ఆదివారం నాడు తిరుమలగిరి పాత గ్రామములో సబ్బంద కులా లరిలే నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించారు ఈ దీక్ష కార్యక్రమంలో భాగస్వాములైన బస్ డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటు చేయాలని అందుకు డిపో నిర్మాణానికి అవసరమైన భూమి ఇవ్వడానికి కొంతమంది దాతలు ముందుకు వచ్చినప్పటికీ బస్ డిపో ఏర్పాటు కోసం గత కొంతకాలంగా ఇక్కడ అనేక ప్రజా ఉద్యమాలు పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇక్కడి ప్రజల ఆకాంక్షను గుర్తించడంలో పక్షపాతం వహిస్తున్నారని తెలిపారు. తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటు చేయాలని ఇప్పటికే ఈ ప్రాంత శాసనసభ్యులకు జిల్లా మంత్రులకు ఆర్టీసీ అధికారులకు సంబంధిత శాఖ మంత్రులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. తిరుమలగిరి మండల ఈ ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష అయినా బస్ డిపో నిర్మాణమీద వెంటనే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. ఈ ఉద్యమాన్ని బస్ డిపో ఏర్పాటు చేసేంతవరకు మండలంలోని సబ్బండ వర్గాల ప్రజలను అన్ని రాజకీయ పార్టీలను ప్రజాసంఘాలను యువజన సంఘాలను స్వచ్ఛంద



సంస్థలను కలుపుకొని పోయి తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటు అయ్యేంతవరకు కూడా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని చేపడతామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తిరుమలగిరిలో ఆర్టీసీ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే బస్ డిపో ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ ఉద్యమం ఇంతటితో ఆగదని ఈ ఉద్యమాన్ని ఇంకా ముందుకు కొనసాగించడానికి అవసరమైన ఉద్యమ ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని మండల వ్యాప్తంగా ఒక బలమైన ప్రజా ఉద్యమాన్ని ఏర్పాటు చేసి డిపో సాధించేంతవరకు కూడా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.




## లక్ష డప్పుల వెయ్యి గొంతుల కళానాయకుల కవాతు మద్దిరాల మండల నూతన కమిటీ ఎన్నిక

మద్దిరాల /జనవరి 5: ప్రభాతవార్త:



లక్ష డప్పుల వెయ్యి గొంతుల కళానాయకుల కవాతు మద్దిరాల మండల నూతన కమిటీ ఎన్నిక ముఖ్య అతిథులుగా కళానాయకుల కవాతు జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీప్ కుమార్ మాదిగ సూర్యాపేట నియోజకవర్గం అధ్యక్షులు గంట బిక్షపతి ఆధ్వర్యంలో కళా నాయకుల కావతు మద్దిరాల మండల అధ్యక్షులుగా మండలంలోని చిన్ననేమిలా గ్రామానికి చెందిన సుంచు లక్ష్మణ్ మాదిగ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పాల్వాయి ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా గంట నాగర్జున, కార్యదర్శిగా పాల్వాయి ప్రసాద్, కోశాధికారిగా సురారపు మల్లేష్, సంయుక్త కార్యదర్శిగా పాల్వాయి అజయ్, తదితర కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు సుంచు లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ జనవరి ఏడవ తారీఖున జరిగే లక్ష డప్పుల వెయ్యి గొంతుకల కళానాయకుల కవాతు రథయాత్రను మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మాదిగ నాయకులను తరలించి విజయవంతం చేస్తామని అలాగే మా మా ఎన్నికల సహకరించిన ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు చిప్పలపల్లి మల్లేష్ మాదిగ, నాగారం మండల అధ్యక్షులు వంగూరి నరేష్ మాదిగ,ఆకారపు ఉప్పలయ్య, పాల్వాయి ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరం

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

నిరుపేదలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవాలని సువెన్ ఫార్మా హెడ్ఎం.రమేష్ బాబు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని భరోసా సెంటర్లో సువెన్ ఫార్మా ఆధ్వర్యంలో మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందంచే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సువెన్ పరిసర ప్రాంతాల ప్రజలు దూర ప్రాంతాల్లో ఉండే పెద్దసుపత్రులకు వెళ్ళే అవసరం లేకుండా అక్కడి ఆసుపత్రి వైద్యబృందంచే ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సువెన్ ఫార్మా ఆధ్వర్యంలో ప్రతి నెల ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి అవసరమైన మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ శిబిరంలో గైనకాలజీ, ఆర్థోపెడిక్, కార్డియాలజీతో పాటు జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా



మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నీలాబాయి లింగానాయక్, సీఎస్ఆర్ ఇంచార్జి పి.ఎస్.ఎన్.మూర్తి, హెచ్ఆర్ హెడ్ వెంకటరమణ, మెయింటెనెన్స్ పి.జె.రెడ్డి, ఇహెచ్ఎస్ పి.వి.రమణ, ప్రొడక్షన్ ఎం.వి.రమణ, డీపీఎస్, అడ్మినిస్ట్రేషన్ సైదులు, విజయచక్రునాయక్, జీవన్, శంకర్ నాయక్, శివరాంనాయక్, లింగానాయక్ తో పాటు సువెన్ హెచ్ఓడిలు, ఉద్యోగులు, పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో సేవా పథకానికి ఎంపికైన తుంగతుర్తి వాసి

### ఎల్లబోయిన జనార్ధన్.

తుంగతుర్తి జనవరి. 6. ప్రభాతవార్త



తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన ఎల్లబోయిన జనార్ధన్ తెలంగాణ స్టేట్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ లో విధులు నిర్వర్తిస్తూ ఆయన చేసిన సేవలకు గుర్తుగా రాష్ట్రస్థాయిలో విశిష్ట సేవ పథకానికి ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు స్నేహితులు హర్ష వ్యక్తం చేస్తున్నారు. ఈయన సికింద్రాబాద్ రీజినల్ పాస్ పోర్టు ఆఫీసులో 2020 నుండి నేటి వరకు కూడా హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్నారు. 27 ఏళ్లుగా ఆయన అనేక ప్రాంతాలలో విధులు నిర్వహిస్తూ వస్తున్నారు. సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ హైదరాబాద్ లో తొలిసారిగా కానిస్టేబుల్ గా విధులను చేపట్టిన ఆయన పాల్వంచ, తిరుపతి తోపాటు పలు ప్రాంతాలలో పనిచేశారు. పనిచేసిన చోటల్లా అధికారుల ప్రశంసలు పొందుతూ వస్తున్నారు.2017 లో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందారు. ప్రస్తుతం తెలంగాణ స్టేట్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసిన అత్యుత్తమమైన ఉద్యోగుల్లో జనార్ధన్ ఒకరు.జనార్ధన్ సేవా పథకానికి ఎంపిక కావడం పట్ల తుంగతుర్తి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బిజెపి పట్టణ అధ్యక్షునిగా సాధనబోయిన శంకర్

రాజాపేట, జనవరి 5 ప్రభాతవార్త



రాజపేట పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షులుగా సాధనబోయిన శంకర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు శాలువాతో సత్కరించి అభినందించారు. మండల పార్టీ అధ్యక్షులు దావేపల్లి రాజు మాజీ అధ్యక్షులు కాయితి బాల్రెడ్డి, ఎక్కల దేవి శ్రీహరి, జెన్న సిద్దులు, కుమ్మరి లక్ష్మణ్, శ్రీను నాయక్, కోయ ఉపేందర్, మధు, బీరయ్య, బీర్రు సురేష్ తదితరులున్నారు.

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి విఫలం

నూతనకల్... జనవరి 5 ప్రభాతవార్త.



.. బిఆర్ఎస్ పార్టీ నాయకులు గాదుదుల లింగరాజు..ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు గాదుదుల లింగరాజు యాదవ్ అన్నారు. ఆదివారం మండల పరి ధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రైతులకు రైతు భరోసా 15వేల రూపాయలను ఇస్తామని అబద్ధపు మాటలు చెప్పి ఇప్పటివరకు రైతు భరోసా ఇవ్వకపోవడం బాధాకరమని, మహిళలకు 2500, పెన్షన్ దారులకు 4000 రూపాయలు, వికలాంగులకు 6000 పెన్షన్, వంటి పథకాలను చూపించి మోసం చేశారని కావున ప్రజలు గమనించి స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ నరేష్ సాగర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇరుగు అంజయ్య, మాజీ ఎంపీటీసీ గాదుదుల అవిలయ్య, కృష్ణ, ఉప్పుల వీరు యాదవ్ వీరమల్ల యాదగిరి మహేష్, సురేష్, సతీష్, అనిల్ లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం చేసిన గ్రామస్తులు

..నూతనకల్.. జనవరి 5 ప్రభాతవార్త.

.మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామానికి చెందిన ఎం.నరసమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారిది నిరుపేద కుటుంబం కావడంతో వారి ఆర్థిక పరిస్థితులను గమనించిన గ్రామస్తులు ఆ కుటుంబానికి 17వేల రూపాయలను ఆర్థిక సహాయంగా ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న యువకులను కొనియాడారు. గతంలో కూడా ఈ విధంగా పేద కుటుంబాలకు ఆర్థిక సహాయాలు అందజేసిన పరిస్థితులను గుర్తు చేశారు.ఇంకా ముందు ముందు కూడా ఇలాంటి సహాయ సహకారాలు అందజేస్తామని గ్రామ యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంట రామకృష్ణ, రవిశంకర్, శివప్రసాద్, మహేష్, రాచకొండ అయోధ్య, పాండవుల లింగయ్య, అశోక్, అన్నమయ్య, నరేష్, కార్తీక్, శ్రీను, వెంకటేశం, రవీందర్, మహర్షి, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

*. ఆలేరు జనవరి 5 ప్రభాతవార్త*

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని టి పి సి సి రాష్ట కార్యదర్శి జనగాం ఉపేందర్రెడ్డి అన్నారు. ఆదివారం ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామంలో అభయ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి పలు రకాల మందులు అందించి వారికి పరీక్షలు చెశారు.. ఈ సందర్భంగా జనగాం ఉపేందర్ రెడ్డి సొంత నిధులతో ఒక దిన వారి షుగర్



లెవెల్స్ పరీక్షల పరికరం మరియు బిపి లేవల్ పరీక్ష పరికరం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బండ్రు జాంగిర్ ,శ్రీశైలం నర్సి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరి గుట్ట వార్త

## ఘనంగా శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం

*ఆలేరు జనవరి 5 ప్రభాతవార్త*



ఆలేరు పట్టణంలో శ్రీమన్నారాయణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండవ కళ్యాణం మహోత్సవం వై ఎస్ ఎన్ గార్డెన్ ఆదివారం ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమం కు బి ఆర్ ఎస్ వి రాష్ట ఉపాధ్యక్షులు డాక్టర్ తుంగబాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఆకాంక్షించారు. . ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవ నిర్వాహకులు బల్ల గణేష్, బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు పల్లె సంతోష్ గౌడ్, పులి శ్రీకాంత్, సిద్దేశ్వర్, వెంకటేష్ మరియు కమిటీ సభ్యులు బిఆర్ఎస్వి నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ఆరుట్ల దంపతుల స్మరక క్రీడోత్సవాలు సద్వినియోగం చేసుకోవాలి

*. ఆలేరు జనవరి 5 ప్రభాతవార్త*



ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి దంపతుల స్మరక క్రీడోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని ఆరుట్ల కమలాదేవి ఫౌండేషన్ ఛైర్మ న్ సుశీలా దేవి కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ఆలేరు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ఆవరణంలో జనవరి 6,7,8, జరిగే క్రీడలను ఆలేరు నియోజకవర్గ స్థాయిలో జరిగే క్రీడలు కబడ్డీ, కోకో, వాలీబాల్, చెస్, క్యారం, రన్నింగ్, లాంగ్ జంప్, వ్యాసరచన, చిత్రలేఖన, అంశాలలో విద్యార్థిని విద్యార్థులకు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఫిజికల్ డైరెక్టర్ గడసంతల మధుసూదన్, మేఘరాజు, పూల నాగయ్య, ఫౌండేషన్ సభ్యులు అభినేష్ తదితరులు పాల్గొన్నారు.

## పలుగుల మైసమ్మ దేవస్థాన క్యాలెండర్ ఆవిష్కరణ

*తుర్కపల్లి, జనవరి 5 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలోని పలుగుల మైసమ్మ దేవస్థాన నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో పలువుల మైసమ్మ దేవస్థాన కమిటీ ఛైర్మన్ కొక్కొండ సత్తయ్య గౌడ్. దేవస్థాన కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## సీఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ -పంపిణీ చేసిన ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని ఎమ్మెల్యే కార్యాలయంలో తెలంగాణ రాష్ట ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసారు. దీంట్లో కళ్యాణ లక్ష్మి చెక్కులు సుమారు 50,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు సుమారు 140 పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గోదాదేవి అమ్మవారికి పంచామృతాభిషేకాలు

*హుజూర్ నగర్ రూరల్, జనవరి 05, ప్రభాతవార్త:*



హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీఆదివరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం గోదాదేవి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పంచామృతాభిషేకాలు నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవ, ఆరాధన, మంజలి ఉత్సవం లో బాగంగా గోదా అమ్మవారికి అభిషేకం, అష్టోత్తర శతనామావళితదితర నిత్యపూజలు శాస్త్రోక్తంగా జరిపారు . అనంతరం స్వామి అమ్మ వార్లకు , ఆల్వార్లకు, మంగళాశాసనములు, ఆండాళ్అమ్మవారికి ఇరవై ఒకటో పాశురం విన్నవించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేసారు. పూజాకార్యక్రమాలల్లో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య గౌడ్ , ధర్మకర్తలు,ఈవో ఎంపీ లక్ష్మణ్ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ

*నేరేడుచర్ల జనవరి 5 ప్రభాతవార్త*

వాసవి క్లబ్ హెల్త్ క్యాంప్ డిస్ట్రిక్ట్ చైర్మన్ సోమప్ప ఆలయ కమిటీమాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు నేరేడుచర్ల లోని పెంచికలదిన్నె రోడ్డులో గల అనారోగ్య పరిస్థితుల్లో ఉన్నటువంటి నిరుపేద నాగార్జున పాపచారికి బియ్యంకిరాణా సామాను పంపిణీ చేశారు. వాసవి క్లబ్ మాజీ జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్ 500 రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మాజీ చైర్మన్ కంది బండ శ్రీనివాస్ రావు వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు ఊటుకూరి నటరాజు మాజీ వాసవి క్లబ్ సెక్రటరీ ఉప్పల పుల్లయ్య వాసవి క్లబ్ సభ్యులు నీల రామ్మూర్తి చెరుకు రాము తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన చల్లూరు వాసులు

*రాజాపేట, జనవరి 5 ప్రభాతవార్త.*



.ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను ఆదివారం చల్లూర్ వాసులు కలిశారు. గత కొన్ని సం వత్స రాలుగా చల్లూరు గ్రామంలో ,రెండు అంగన్వాడీ సెంటర్లు ఉండగా గత కొన్ని సంవత్సరాల నుండి ప్రవేటు భవనాల్లో కిరాయికి నిర్వహిస్తున్నారు పిల్లలకు గ్రౌండ్ లేక బాత్రూమ్స్ లేక ఇబ్బంది పడుతున్నారని, రెండు సెంటర్లకు గాను ఒక సెంటర్ ..ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న .. ఇస్తానని మాట ఇవ్వడంతో రెండవ సెంటర్ తీన్మార్ మల్లన్న వారి నిధులలో మొదటగా ఒక భవనం ఇస్తానని హామీ ఇచ్చారన్నారు . ఈ కార్యక్రమంలో బొంత సుధాకర్ ఓబీసీ సెల్ రాజపేట మండల అధ్యక్షులు , గంగు భవనంద్ రెడ్డి ,గడమల యాదేందర్ , మీస కరుణాకర్ ,నంగునూరు నరేష్ గౌడ్, చాడా బంగారి తదితరులు పాల్గొన్నారు.

## రాజపేటలో ఘనంగాపూర్వ విద్యార్థుల సమ్మేళనం

### ఉత్సాహంగా గడిపిన 1999 2000 ఎస్ఎస్సి బ్యాచ్

*రాజాపేట, జనవరి 5 ప్రభాతవార్త*



రాజపేట ఉన్నత పాఠశాల 1999 2000 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ పూర్వ విద్యార్థుల సమ్మేళనలనాన్ని ఆదివారం ఘనంగా ఉత్సాహంగా జరుపుకున్నారు. రాజపేటలోని చలిమిడి ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు దాదాపు పూర్తిస్థాయిలో పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ కార్యక్రమం కొనసాగింది. మొదటగా చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మచే గురువులకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. విద్యార్థులు పూలు చల్లుకుంటూ వేదికపైకి ఆహ్వానించారు. విద్యార్థులు గురువులు ఉపన్యాసాలు కొనసాగాయి. సామూహికంగా భోజనాలు చేశారు. గురువులను పూలమాలలు, మెమొంటో, పుష్పగుచ్ఛం, చేనేత శాలువాలతో సత్కరించి మరోసారి ఆశీర్వాదం పొందారు. బల్ల దామోదర్, రాపోలు రామచంద్రారెడ్డి, వెంకటేశం, యాదగిరి,రేవతి, బాలాంజని,ఎడ్ల బిక్షం, డీకే యాదగిరి, వెంకటరెడ్డి, ఎండి గౌస్ మియా, రేకులపల్లి విఘ్నేశ్వర్ రెడ్డి, కాసోజు బ్రహ్మాచారి, వాచస్పతి, శ్రీమతి దాచేపల్లి శ్రీనివాస్, పెంట రమేష్, ఉప్పల రమేష్, మల్లయ్య తదితరులున్నారు. ఈ కార్యక్రమం లో 1999 2000 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు. మొదటగా చదువు నేర్పిన పాఠశాలను సందర్శించారు. సమావేశంలో పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

*రాజపేట, జనవరి 5 ప్రభాతవార్త.*

రాజపేట మండలం లోని 16 గ్రామాల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ ఆదివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా పంపిణీ చేసారు . ఈ కార్యక్రమంలో రాష్ట జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు పార్టీ శ్రేణులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో వైభవంగా పారాయణాలు సప్త హారతులు

మేళ్లచెరువు జనవరి 5 ప్రభాతవార్త

మేళ్లచెరువులోని శ్రీ గోదా భనీళ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ధనుర్మాస ఉత్సవంలో భాగంగా భక్తిశ్రద్ధలతో పారాయణాలు సప్త



హారతులు నిర్వహించారు. 21 తిరుప్పావై.శ్రీకృష్ణార్తకపారాయణము. సహస్రనామార్చనము. అభిషేకము హారతులు. అమ్మవార్లకు అష్టోత్తర శతనామము. కుంకుమార్చనలు. దైవ నామ స్మరణ భజనలు. పల్లకి సేవలు గుడి సేవలు విశేష అర్చనలు పూజలు వేద పఠణం మంగళ నిరాజనం మంత్రపుష్పము తీర్థ ప్రసాద వినియోగము వైభవంగా నిర్వహించారు. శ్రీనగర్ కాలనీలోని శ్రీరామ మందిరంలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర ఆలయంలో . శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో. కందిబండ లోని శ్రీ భూనీళ చెన్నకేశవ స్వామి ఆలయంలో. ప్రియా నగర్ లో కొలువైన శ్రీ కోదండ రావ ాలయంలో వేణుగోపాల ఆలయ ంలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలు అత్యంత ఘనంగా నిర్వహించారు ఆయా పూజా కార్యక్రమాలలో కార్య నిర్వాహణ అధికారులు గుజ్జుల కొండారెడ్డి ,నాగేళ్లసంబిరెడ్డి,ఆలయాల అర్చకులు నరిగిరిన ధనిరంగభట్టచార్యులు. తరుణ్ దత్. సుదర్శనం ప్రసాదాచార్యులు. మోహన కృష్ణమాచార్యులు. కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ. యాతవాకిళ్ల భాను కిరణ్ శర్మ. నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసా దాచార్యులు. చెట్లూరి వాసుదేవా చార్యులు. వేదాంతం వరప్ర సాదాచ ార్యులు. తిరునగరు వెంకటకేశవాచార్యులు.శ్రీనివాసచార్యులు. లక్ష్మీన రసింహచార్యులు. జోష్యుల శ్రీ రామ చంద్ర మూర్తి. స్వర్ణ యాజివెంకటనారాయణ. వాసుదేవ శివాచార్య. బుర్ర రాజగోపాలం ల తోపాటు అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది



## నిరుపేదలకు శ్రీరామరక్ష సీఎం సహాయ నిధి

నేరేడుచర్ల జనవరి 5 ప్రభాతవార్త

నిరుపేదలకు సీఎం సహాయనిధి శ్రీరామరక్ష అని నేరేడుచర్లమున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ వైస్ చైర్మన్ అలక సరిత లు అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో సీఎం సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి తోకలిసిలబ్ధిదారులు మన్నెంగౌతం పేరం సైదమ్మ లకు అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ. రాష్ట్ర భారీ నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివృద్ధి పనులతో పాటు పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి



చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మలిగిరెడ్డి మల్లారెడ్డి కంభం భగవంతరెడ్డి కసిరెడ్డి ర్నారెడ్డి నన్నేపంగ శ్రీను చాడ నాగార్జున రెడ్డి మధు సైదిరెడ్డి సందీప్ శ్యామ్ శ్రీకాంత్ నర్సిరెడ్డి కనకమ్మ సైదులు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు ఇచ్చిన హామీలను ఆంక్షలు లేకుండా అమలు చేయాలి

నేరేడుచర్ల జనవరి 5 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వంరైతులకు ఇచ్చిన హామీలను ఆంక్షలు లేకుండా అమలు చెయ్యాలని బిజెపీ మండల అధ్యక్షులు పార్ధనబోయిన విజయ్ కుమార్ కోరారు. ఆయన ఆదివారం నేరేడుచర్ల లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రైతులందరకి రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని షరతులతో కూడిన రుణమాఫీ కొందరికే చేయడం అమానుషమన్నారు. ఖరీఫ్ సీజన్ ముగిసి రబీ సీజన్ వ్యవసాయ పనులు ప్రారంభం అయి రెండు నెలలు గడుస్తున్న ఇంతవరకు ఖరీఫ్ లో ఇవ్వాల్సి న రైతుభరోసా ఇవ్వకపోగా ఆంక్షల పేరిట రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, రైతుభరోసా ఎకరాకు సంవత్సరానికి పదిహేను వేలు, కౌలు రైతులకు రైతుభరోసా, వరికి క్వింటాలుకు అయిదు వందల బోనస్ అంటూ ఆ హామీలు ఇచ్చి నేడు సన్నరకం వరికి ధాన్యానికి మాత్రమే బోనస్ అంటూ కొర్రీలు పెట్టి రైతులను మోసం చేసింది అని



ఆరోపించారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పల్లెపంగ వీరబాబు, ప్రధాన కార్యదర్శి దిద్దకుంట్ల విజయ్ రెడ్డి, కోశాధికారి గొడ్డేటి పవన్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు చింతలచెరువు సతీష్, దళిత మోర్చా అధ్యక్షులు ఉప్పెల్లి ప్రవీణ్, యువమోర్చా అధ్యక్షులు సోమనబోయిన నవీన్, చిలక రాజు కరుణాకర్, చంచల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను ప్రతి ఒక్కరూ గౌరవించాలి

**మాజీ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కుక్కడపు రామ్మోహన్ రావు**

హుజూర్ నగర్ టౌన్, జనవరి 5, ప్రభాత వార్త:

సమాజంలో వైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులను ప్రతి ఒక్కరూ ఆదరించి గౌరవించాలని మాజీ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కుక్కడపు రామ్మోహన్ రావు అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలోని సాయిబాబా కళ్యాణ మండపంలో దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వైకల్యం ఎదుగుదలకు అడ్డంకి కాదని ప్రతి ఒక్కరూ ఆయా రంగాల్లో రాణించి తమ ప్రతిభతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా దివ్యాంగులను కోరారు. కార్యక్రమంలో పట్టణ దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ సలహాదారు



ఆకుల రాము, దామెర అనంతలక్ష్మి, ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మన్నెం వీరాంజనేయులు, శీరీ ఖాదర్ ఇందిరాల పిచ్చయ్య,పొను గుపాటి లక్ష్మణరావు, కాలం శ్రీనివాస్,అసోదు శ్రీనివాస్ ములకలపల్లి శ్రీను, చేజర్ల వెంకటేశ్వర్లు,వల్లెపు రామకృష్ణ చింతిరాల వెంకటేశ్వర్లు, వల్లేపు రూపా రాణి, ఎర్రగడ్డ ఆదిలక్ష్మి పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు

# బట్రాజులకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించాలి

**...సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుకు కదలాలి....పదవ తరగతి విద్యార్థులకు ఉపకార వేతనాలు, గోల్డ్ మెడల్ లు పంపిణి**

హుజూర్ నగర్ టౌన్, జనవరి 5, ప్రభాతవార్త

:రాజకీయాల్లో, ప్రభుత్వ పదవుల్లో భట్రాజు కులస్తులకు ప్రభుత్వాలు ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర బట్రాజు సంఘం అధ్యక్షులు విష్ణువర్ధన్ రాజు అన్నారు ఆదివారం పట్టణంలోని టౌన్ హాల్ నందు నిర్వహించిన జిల్లా బట్రాజుల సంఘం మొదటి వార్షికోత్సవ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బట్రాజు కులస్తులలో అర్హులైన పేద బట్రాజులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. తమ కులం ను దూషించే విధంగా అనుచిత వ్యాఖ్యలు మాట్లాడే వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.సంఘం అభివృద్ధికి కుల బంధువులు చేయి చేయి కలిపి ముందుకు సాగి అందరికీ సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు మొదటిసారిగా ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమం జిల్లాలో హుజూర్ నగర్ లో నిర్వహించడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు అనంతరం పదో తరగతి పాసైన భట్టురాజు విద్యార్థినీ విద్యార్థులకు రుణాలు, గోల్డ్ మెడల్,శాలువాలు మెమొంటో తో సత్కరించి అందించడం జరిగింది. అలాగే సంఘం కోసం పనిచేసిన రాష్ట్ర జిల్లా నాయకులను సూర్యాపేట శాఖ ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లెపల్లి రఘురామరాజు, ప్రధాన కార్యదర్శి దేనుమ కొండ శేషం రాజు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, నరసరాజు, శంకరరాజు శ్రీనివాసరాజు, తంగెళ్ల వెంకటచంద్ర, నక్క రమాదేవి, జయప్రద, తంగెళ్ల శైలజ, కూరపాటి కృష్ణంరాజు, రఘురా మరాజు,సరికొండ గణపతిరాజు కోలాహలం లక్ష్మణ్ రాజు, బొల్లె పల్లి సీతారామరాజు,పట్టం రాజు రామరాజు, సందేశ్, శ్రీనివాస రాజు, తంగేళ్ల పిచ్చం రాజు, తదితరులు పాల్గొన్నారు

## హుజూర్ నగర్ వార్త

## ఉత్తమ సేవలందించిన మాజీ సర్పంచ్ సిబ్బందికి సన్మానం

నేరేడుచర్ల జనవరి 5 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలంపెంచికలదిన్నె గ్రామపంచాయతీలో ఉత్తమ సేవలందిస్తున్న సిబ్బందికి, ఉత్తమ పాలన చేసిన గ్రామ మాజీ సర్పంచ్ సుంకర వాణి శ్రీరామ్మూర్తి లను ఆదివారం ప్రముఖ వ్యాపారవేత్త రావులపల్లి ప్రసాద్ సహకారంతో మాజీ సర్పంచ్ న్యాయవాదులు సుంకర క్రాంతి కుమార్ , ప్రదీప్తి లు ఘనంగా సన్మానించి 12 వేల రూపాయల దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గ్రా మప ంచాయతీకి ఉదార భావంతో అందించిన ఫ్రీజర్ బాక్స్ ను సక్రమ పద్ధతిలో ఉపయోగిస్తూ గ్రామంలోనే కాక చుట్టూపక్క గ్రామాలకు సహకారం అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని , నిత్యం గ్రామంలో సేవలు అందిస్తున్న సిబ్బందికి రావులపల్లి ప్రసాద్ సహకారం అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీసిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## చైనీస్ మాంజా అమ్మినా లేదా నిల్వ చేసినా కఠిన చర్యలు

## . సిఐ జి.చరమందరాజు

హుజూర్ నగర్ టౌన్, జనవరి 5, ప్రభాత్‌వార్త :



సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలకు ఉపయోగించే చైనీస్ మాంజా అమ్మకం లేక షాపులలో నిల్వ చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హుజూర్ నగర్ సిఐ జి చరమంద రాజు ఆదివారం తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎస్ఐలు ఈ విషయంలో చర్యలు తీసుకొవాలని ఆయన ఆదేశాలిచ్చారు. గాలి పటాలు ఎగరేయటానికి చైనీస్ మాంజా ఉపయోగించే సమయంలో మానవ ప్రాణాలకు, పక్షులు, జంతువులకు హాని జరుగుతుండడం వల్ల ప్రభుత్వం ఈ చైనీస్ మాంజా దారాన్ని గాలిపటాలకు ఉపయోగించ డానికి నిషేధించడం జరిగింద న్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగరవేయడానికి సాధారణ దారాన్ని మాత్రమే ఉపయోగించి గాలిపటాలు ఎగరేసి సంక్రాంతి పండుగ జరుపుకోవాలని ప్రజలను ఆయన కోరారు.

# కండ్లకు గంతలతో సివిల్ సప్లై గోదాం ముందు హమాలీల దీక్షలు

*చౌటుప్పల్, జనవరి 5 ప్రభాతవార్త*

తెలంగాణ సివిల్ సప్లై శాఖలో హమాలీ కార్మికులకు గత ఏడాది ఒప్పందం ప్రకారంగా పెంచిన ధరలకు సంబంధించిన జిఓను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆధ్వర్యంలో చేపట్టిన నిరవదిక దీక్షలు ఆదివారం నాటికి ఐదో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా హమాలీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనగా తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకరయ్య మాట్లాడుతూ గత ఐదు రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదన్నారు. ఒప్పందం ప్రకారం 2024 ఆగస్టు నెలలో సివిల్ సప్లై హమాలీలు రాష్ట్ర కమిషనర్‌తో కుదుర్చుకున్న రేట్ల ఒప్పంద జిఓను విడుదల చేయడంలో జాప్యం చేస్తున్నారని, తక్షణం జిఓను విడుదల చేయాలని, అదే విధంగా క్వింటాకు రూ.26 నుంచి రూ.29 పెరిగిన ధరలను 2024 నుంచి అమలు చేస్తూ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో నిరవదిక



దీక్షలను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షులు టంగుటూరి రాములు, కోశాధికారి ఎండి.రేహనమాన్, సివిల్ సప్లై హమాలీ కార్మికులు పాపగల్ల శంకరయ్య, బోదుల యాదయ్య, కొక్కు సైదులు, ఆరుట్ల నరేష్, ఇరిగి సంజీవ, కొరగోని ఈశ్వర్, బోదుల లింగస్వామి, కెమల్లయ్య, కొరగోని శ్రీకాంత్, పాపగల్ల లింగస్వామి, కె.నర్సింహ, కాసోజు వెంకటయ్య, స్వామి, ఎ.బాబు, శంకరయ్య, స్వీపర్ ధనమ్మ తదితరులున్నారు.




### ముస్కు మధుసూదన్‌రెడ్డి ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*చౌటుప్పల్, జనవరి 5 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లిలోని ముస్కు మధుసూదన్‌రెడ్డి ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో ఆదివారం అలుమ్ని సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రారంభం నాటి నుంచి నేటి వరకు కళాశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఒకే వేధికపై తమ కళాశాల రోజుల నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కళాశాల వ్యవస్థాపకుడు ముస్కు మధుసూదన్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ రాజు, వైస్ చైర్మన్ డా॥పి.శ్రీనివాస్‌రెడ్డి, ట్రస్టు సభ్యులు అనంతరెడ్డి, రాజేందర్, వసంత, ఫా ్యకల్టీస్ జడ ప్రసాద్, విజయరారి, నరేష్ తదితరులున్నారు.

# వైద్య ఆరోగ్య శాఖలో 'బడుగు' సేవలు ఎనలేనివి

*చౌటుప్పల్, జనవరి 5 ప్రభాతవార్త*



వైద్య ఆరోగ్య శాఖలో గత 39 ఏళ్ళ సుదీర్ఘ కాలం పాటు పేద ప్రజలకు సేవ చేయడంతో పాటు అటు ప్రభుత్వానికి, ప్రజలుకు మధ్య ఉన్నతమైన సేవలు అందించి ప్రశంసలు పొంది నేడు పదవీ విరమణ పొందిన బడుగు శ్రీరాములును తండపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1986-87 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఘనంగా సత్కరించారు. బడుగు శ్రీరాములు దంపతులను దృశ్యమాలతో సత్కరించి సన్మాన పత్రాన్ని అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంకిత భావంతో హృదయపూర్వకంగా పనిచేసే ఉద్యోగులను ప్రజలు తమ గుండెల్లో పెట్టుకుంటారని, అలాంటి కోవలోనే నేడు ఉన్నత మైన సేవలు అందించి ఉద్యోగ విరమణ చేసిన శ్రీరాములును అభినందించారు. ఈ కార్యక్రమంలో ముటుకుల్లోజు పాండురంగాచారి, పద్మశాలి సంఘం అద్యక్షులు బడుగు యాదగిరి, చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు బడుగు అంజయ్య, శివభక్త మార్కండేయ స్వమి దేవాలయ ధర్మకర్త బడుగు లక్ష్మయ్య, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు నిమ్మల యాదగిరి, కన్వీనర్ సత్తయ్య, సలహాదారుల ముటుకుల్లోజు అశోక్‌కుమార్, బడేటి అశోక్, బాలగోని వెంకటేశం, ఊదరి మోహన్, ఏనుగు కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, కందగట్ల ఆనంద్, బొప్పిడి పద్మ, ఎస్.సునిత, సుభాషిని, వనజ, విజిత, అజిత, జనాబాయి, రాణి, చిట్టిబాబు, శ్రీనివాస్, వెంకటేశం తదితరులున్నారు.

## ఇందిరా ఫెలోషిప్ వేడుకల్లో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌనిక రమేష్‌గౌడ్

*చౌటుప్పల్, జనవరి 5 ప్రభాతవార్త*

శక్తి అభియాన్‌లో భాగమైన ఇందిరా ఫెలోషిప్ ఫెలోస్ ఆదివారం గాంధీ భవన్‌లో రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ప్రస్తుత రాజకీయాల్లో మహిళలకు ప్రాతినిధ్యం పెంచాలన్న ఉద్దేశంతో రాహుల్‌గాంధీ ప్రత్యేకంగా ఈ ప్రొగ్రాంను ప్రారంభించగా జనాభాలో 50 శాతం ఉన్న మహిళలకు అన్ని రంగాల్లో, సామాజిక వనరులలో, విద్యా, ఉద్యోగాల్లో ముఖ్యంగా రాజకీయాల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో శిక్షణ, మార్గదర్శకత్వం ఇచ్చి వారికి రాజకీయ నాయకుల్లా అనుభవాలను పెంచాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాలను చేపట్టారని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్ తెలిపారు. ఈ సదస్సును జాతీయ ఇంచార్జ మనీష్ ఆన్‌లైన్‌లో పాల్గొని పలు అంశాలపై వివరించారు. ఈ కార్యరమకంలో సీనియర్ ఉపాధ్యక్షులు కుమార్ మహిళలతో మాట్లాడారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని




మౌనిక రమేష్‌గౌడ్‌ని ఇంద్ర ఫశ్రీలోషిప్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ సౌజన్య, ఎన్.శివలాల్, తెలంగాణ రాష్ట్ర ఇందిరా ఫెలోషిప్ కో-ఆర్డినేటర్లు ప్రియాంక, విజయలక్ష్మీలు అభినందించి సత్కరించారు. ఇందిరా ఫెలోషిప్ రాష్ట్రంలో ఇంత మంది వెళ్లడానికి సహకరించిన పిపిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని నలు మూలల నుంచి ప్రతినిధులతో పాటు ఇందిరా ఫెలోషిప్ నాయకురాలు అస్మా, విజయ, సాత్విక, నిహారిక, రమణి పాల్గొన్నారు.

## సిపిఎం 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

### సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం



*హుజూర్ నగర్ టౌన్, జనవరి 5, ప్రభాతవార్త :*

జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరిగే సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల, కార్మికుల రైతుల సమస్యలపై సమరశీల పోరాటాలు చేస్తున్న కష్టజీవుల గొంతుక సిపిఎం పార్టీ అన్నారు. సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయుటకు పార్టీ నాయకులు, పట్టణ ప్రముఖులు సహకరించా లని పిలుపునిచ్చా రు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన ఉద్యోగాలు, ఉపాధి లేకనిరుద్యోగ యువత ఎదురు చూపులు చూస్తున్న పరిస్థితి ఉందన్నారు. కూలీలు, అసంఘటితరంగ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర చట్టం చేయాలన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకుం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోడీ సర్కార్ నూతన ఆర్థిక విధానాల తో కార్పొరేట్లకు దేశ సంపదను ఆదాని అంబానీ ల సర్కార్ లకు దోచుపెడుతున్నారని విమర్శిం చారు. పెట్రోల్, డీజిల్ నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలకు దుర్భర పరిస్థితు లు కల్పిస్తుందని విమర్శించారు నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, మండల కమిటీ సభ్యులు తంగెళ్ళ వెంకట్ చంద్ర కొప్పుల నాగమ్మ, చందాల బిక్షం షేక్. ఖాసిం, పెన్నపు రెడ్డి వెంకటరెడ్డి, షేక్. సైదా మాడూరి .నరసింహ చారి చికూరి. తిరపయ్య, తంగేళ్ల. గోపరాజు తదితరులు పాల్గొన్నారు

## మోతె మండల అభివృద్ధికి కృషి చేస్తా

### ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

*మోతె, జనవరి5, ప్రభాతవార్త:*

మోతె మండల అభివృద్ధికి ఎల్లప్పుడు అండగా ఉంటానని స్థానిక శాసన సభ్యులు ఉత్తమ్ పద్మావతి అన్నారు. ఆదివారం మండలంలోని సర్వారం, రావికుంట తండా, రాందాసు తండా గ్రామాలలో నాలుగున్నర కోట్ల వ్యయంతో అంతర్గత రహదారుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, మాజి జడ్పీటిసిలు పి.పుల్లారావు, మాతృనాయక్, నాయకులు మైనంపాటి గురవారెడ్డి, సామ చిన వెంకట్‌రెడ్డి, మామిడి వెంకటేశ్వర్లు, పులి ఈదయ్యగౌడ్, మాజి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్యశిభిరం

*మోతె, జనవరి5, ప్రభాతవార్త:*



మోతె మండల పరిధిలోని హుస్సేనాబాద్ గ్రామంలో జిమ్ కిడ్నీ హాస్పిటల్‌వారిచే హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిభిరం జరిగింది. ఇట్టి వైద్య శిభిరంలో కిడ్ని ప్రత్యేక వైద్యనిపుణులు డాక్టర్ సంతోష్ సుమారు 100మందికి ఆరోగ్య పరీక్షలు చేసి కిడ్నీ జబ్బులు ఉన్నవారిని గుర్తించి, వారికి ఉచిత మందులు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నరేష్, దీప, శరణ్య, విద్యాసాగర్, రవితేజ, ప్రవీణ్‌కుమా ర్, శం కర్, యూత్ సభ్యులు నిమ్మల బుచ్చిలింగం, కొమ్ము వసం త్‌కుమా ర్, మహేష్, ఉమేష్, వీరయ్య, నాగమణి, గ్రామస్తులు నిమ్మరబోయిన లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఏపూరి విమలమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం

*తిరుమలగిరి జనవరి 5 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామం లో ఏపూరి విమల్లమ్మ గత వారం రోజుల క్రితం అనారోగ్యం తో మరణించారు ఈ విషయం తెలుసుకొని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశాల మేరకు వారి కుటుంబాన్ని పరామర్శించి, 5000 వెల రూపాయలు, 50కేజీల బియ్యం ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ నాయకులు కుంభం సతీష్ గౌడ్ ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు చెరుకు వేణురావు సంకేపెల్లి దామోదర్ రెడ్డి కామిడి విరారెడ్డి ఏపూరి విరమళ్ళు, గాజే వీరయ్య అవిలయ్య వెంకన్న సట్టు శంకర్ మహేష్ ఎల్లయ్య ఆకుల వీరయ్య దుపటి శంకర్ అనగంటి సోమయ్య దుపటి సత్తయ్య ఆకుల రమేష్ గౌడ్ గౌడిచర్ల చిన్న గౌడ్ కుంభం యాకన్నా పొన్నం వెంకన్న ఐలబోయిన కృష్ణ, సాకి గౌరయ్య ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మంత్రాల సుమన్ సాయం

*రాజాపేట, జనవరి 5 ప్రభాతవార్త*



రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో ఇటీవలే పోకల బాలనర్సయ్య మరణించగా మంత్రాల సుమన్ ఆధ్వర్యంలో ఆదివారం మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం సహాయం గా అందజేసారు. ఈ కార్యక్రమం లో మంత్రాల సుమన్, చిగుర్ల గణేష్, సి పి ఐ గ్రామ శాఖ అధ్యక్షులు మూల హరినాథ్, నంగి మహేష్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లు డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*హుజూర్ నగర్ రూరల్, జనవరి 05, ప్రభాతవార్త:*



మండలంలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన చింతా శ్రీను హుజూర్ నగర్ లోని ఓ పార్ బాయిల్డ్ రైస్ మిల్లు డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. తోటి మిల్లుడ్రైవర్లు, కార్మికసంఘం, యూనియన్ నాయకులు ఆదివారం గ్రామంలోని శ్రీను నివాసానికి వెళ్ళి భార్య శాంత ను పరామర్శించి కుటుంబ భరోసా కోసమని యూనియన్ల తరుపున సేకరించిన రూ 60,000 లు అందజేశారు. ఈ సంధర్భంగా యూనియన్ లీడర్లు మాట్లాడుతూ తోటి కార్మికులలో ఎవరికి ఆపద వచ్చినా యూనియన్ల కు అతీతంగా వారికి అండగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో ఐఎన్ టియుసి అధ్యక్షుడు సలిగంటి జానయ్య , టిఆర్ఎస్ కెవి అధ్యక్షుడు చలువాది సైదులు, సిఐటియు అధ్యక్షుడు చింతకాయల పర్వతాలు, సిహెచ్ ఎర్రయ్య, ఎం వీరబాబు ,ఎస్ బాలకృష్ణ ,పి లింగయ్య వి బ్రహ్మం , పి వెంకన్న , పి మల్లయ్య , సీతారాములు , బి వెంకటరెడ్డి, లోకేష్ డ్రైవర్లు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

*రాజాపేట, జనవరి 5 ప్రభాతవార్త*



రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన ఏరోళ్ల ఎల్లయ్య కుటుంబానికి ఇరుగదిండ్ల వెంకటేష్ (ఏసు) ఆదివారం 5000 ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వగల భిక్షపతి, గొర్ల కాపుర సంఘం చెర్మెన్ వస్పరి పురుషోత్తం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శంకర్ నర్సింహ యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు గొడిశెల నగేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్న్నారు.

## 1992,93 పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం

*ఆలేరు జనవరి 5 ప్రభాతవార్త*



తోటి పూర్వ విద్యార్థులు, ఆర్థిక ఇబ్బందులతో ఉన్న విషయాన్ని తెలుసుకొని, 1992 , 93 సంవత్సరానికి చెందిన, పూర్వ విద్యార్థులు, ఆలేరు మండల కేంద్రంలో ఆదివారం వారి , నివాసల వద్ద , మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్బంగా పూర్వ విద్యార్థి మాధవికి 42,500 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మరో పూర్వ విద్యార్థి లక్ష్మీ ప్రసన్నకు 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు. అధైర్యపడవద్దు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు యేలుగల కుమారస్వామి, పాశికంటి కృష్ణ, గిరి మహేందర్, చంద్రగిరి రమేష్, గాడిపెల్లి కృష్ణమూర్తి, బాల లక్ష్మీ , సరస్వతి, అరుణ, శాంత కుమారి, నుప్రాత్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి అండగా స్నేహ హస్తం

*హుజూర్ నగర్ రూరల్, జనవరి 05, ప్రభాతవార్త:*



తమతో కలిసి చదువుకున్న మిత్రుడు అనారోగ్యంతో మరణించడంతో కళాశాల స్నేహితులంతా కలిసి ఆర్దిక సహాయం తో అండగా నిలిచి తమ స్నేహబంధాన్ని చాటుకున్నారు . మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన దగ్గుపాటి అనిల్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న డిగ్రీ కళాశాల స్నేహితులు ఆదివారం మిత్రుని ఇంటికి వెళ్ళి అనిల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంభ సభ్యులకు 40 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ముసుగు సత్యబాబు, మలిశెట్టి ప్రవీణ్, సురేష్ నాయక్ ,మేదరి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి నూతన పాలకవర్గం ఎన్నిక

*మఠంపల్లి జనవరి 05 ప్రభాతవార్త:*

మండలంలోని చౌటపల్లి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ నూతన పాలకవర్గం ఎన్నిక ఆదివారం ఎండోమెంట్ అధికారులు సమక్షంలో ఏకగ్రీవంగా జరిగింది ఆలయ చైర్మన్ గా గ్రామానికి చెందిన సింగారపు సైదులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మరో నలుగురిని పాలకవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు భూక్య మంజు నాయక్ హాజరయ్యారు ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## చేనేత కార్మికులకు త్రీ ఫ్ట పథకం కొనసాగించాలి.

*మోత్కూర్ డిసెంబర్ 5 ప్రభాతవార్త.*

చేనేత కార్మికులకు త్రీ ష్ట పథకం వస్తుందో రాదో అని ఆందోళన చెందుతున్నారని వెంటనే త్రీష్ట పథకాన్ని పున ప్రారంభించాలని చేనేత కార్మిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోచం కన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం మోత్కూర్ పద్మశాలి సంఘం సమావేశం



మండల అధ్యక్షుడు వంగరి రాములు అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన పోచం కన్నయ్య మాట్లాడుతూ చేనేత కార్మికులకు రుణమాఫీ చేస్తామని నేటి వరకు అమలు చేయడం లేదని వెంటనే షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు చేనేత కార్మికులకు 2 లక్షల వరకు ఎలాంటి షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలని ఆయన కోరారు కార్మికులకు ఇన్సూరెన్స్ ను అమలు చేయాలని ఫార్టీ పర్సెంట్ తో సబ్సిడీతో నూలును ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఎన్నికలను కూడా వెంటనే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారుకార్యక్రమంలో మోత్కూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పోచం బిక్షపతి ప్రధాన కార్యదర్శి జిల్లా రవీందర్ మండల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు తాటి లక్ష్మణ్ గుర్రం అంబదాస్ జల్ది సోమయ్య పోచం నరసింహ కందుల వెంకన్న మహేశ్వరం నాగరాజు పాల్గొన్నారు

## సారీ ఫంక్షన్కు హాజరైన జగదీష్ రెడ్డి

*మోత్కూర్ జనవరి 5 ప్రభాతవార్త*

మున్సిపాలిటీ కేంద్రంలోని ఎల్ ఎన్ గార్డెన్లో మండల మహిళా అధ్యక్షురాలు మల్లం అనిత సైదులు గౌడ్ గార్ల పిల్లల నూతన పట్టు వస్త్రాల అలంకరణ మహోత్సవానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిమాజీ మంత్రి ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి గారు, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్ కుమార్ గారు, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ గారు, మాజీ జెడ్పీ చైర్మన్లు ఏలిమినేటి సందీప్ రెడ్డి



గారు, గుజ్జ దీపికా యుగంధర్ రావు గారు, రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నర్సింహ రెడ్డి గారు, చింతల వెంకటేశ్వర్ రెడ్డి గారు, నేవూరి ధర్మేందర్ రెడ్డి గారు, మధర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మి నర్సింహ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు పో న్నె బోయిన రమేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చి ప్పాలి పెల్లి మహేందర్ నాథ్ కొనతం యాకోబు రెడ్డి కొండ సోమల్లు సత్యం గౌడ్ జంగ శ్రీను పానుకుల విష్ణు గజ్జి మల్లేశం డి శైలజ మంజుల జ్యోతి తదితరు పాల్గొన్నారు

## సంక్రాంతి ఆటల పోటీలు

*వలిగొండ జనవరి 5 ప్రభాతవార్త :*

మండలంలోని టేకుల సోమవారం గ్రామంలో సంక్రాంతి సంబరాలలో



భాగంగా చేకూరి మల్లేషన్న ఆధ్వర్యంలో ఈనెల 12 నుండి 15 వరకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని అందుకు సంబంధించిన కరపత్రాన్ని ఆదివారం చేకూరి మల్లేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలతో పాటు గ్రామస్థాయి క్రీడలు మహిళలకు ముగ్గుల పోటీ, కుర్చీలాట, యువకులకు క్రికెట్, వాలీబాల్, గాలిపటాల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. విజేతలకు బహుమతులు కూడా ప్రదానం చేయడం జరుగుతుందని అన్నారు.

## కారు బైక్ ఢీ.

*భువనగిరి జనవరి 5 ప్రభాతవార్త*

భువనగిరి మండలం కునూరు కుమ్మరిగూడెం గ్రామాల మధ్య రోడ్డు ప్రమాదం. కారు బైక్ ఢీ. ఇద్దరు వ్యక్తులు మృతి, ఒకరికి తీవ్ర గాయాలు. సంఘటన వివరాలు తెలియాల్సి ఉంది

# రైతు భరోసా నిధులను కుదించిన ప్రభుత్వం

## మల్ల గుల్లాలు పడుతున్న అన్నదాతలు

## ఉసురు మంటున్న రైతు కుటుంబాలు

*భువనగిరి, జనవరి 5 ప్రభాతవార్త :*

రైతు భరోసా పథకం అమలుపై ఊరిస్తూ వచ్చిన ప్రభుత్వ ఎట్టకేలకు ఇచ్చిన మాట మారుస్తూ నిర్ణయం ప్రకటించడంతో రైతు కుటుంబాల నుంచి జిల్లా వ్యాప్తంగా విమర్శలు వెలువెత్తుతున్నాయి. గత ప్రభుత్వం 10 విడతలుగా రైతుబంధు నిధులను ఎకరాకు 5వేల చొప్పున రైతుల ఖాతాలో జమ చేస్తూ వచ్చింది.ఇదిలా ఉండగా గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు నిధులను ఎకరాకు రూ.5 వేల నుంచి రూ.7500లకు పెంచుతూరైతు భరోసా కింద ఆపన్నహస్తం అందిస్తామని ఇచ్చిన హామీ నేటికి  వాయిదా పడుతూ వచ్చింది శనివారం జరిగిన రాష్ట్ర క్యాబినెట్ లో రైతుబంధు పథకాన్ని మార్చడంతో పాటు రైతు భరోసా కింద ఇస్తామన్న ఎకరాకు 15 వేల నుంచి 12 వేలకు కుందిస్తూ సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన జారీ చేశారు. దీంతో రైతు కుటుంబాల్లో కొంత గందరగోళానికి దారితీసింది. వాస్తవంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా నిధులు అందుతుందని కంపనీ ఆశలతో ఎదురుచూసిన రైతుల ఆశలపై ప్రభుత్వ నిర్ణయం నీళ్లు చల్లునట్లు అయింది. ఇదిలా ఉండగా వానాకాలానికి సంబంధించిన రైతు బంధు నిధులు పంపిణీకునోచుకోకుండా పోవడంతో కర్షకుల నుంచి ప్రభుత్వానికి తీవ్ర వ్యతిరేకత వ్యక్తంఅవుతుంది. యాసంగి సీజన్ రైతులకు చెందాల్సిన పెట్టుబడి సహాయం (రైతుభరోసా నిధులు) అందుతాయని గంపెడాశలతో అన్నదాతలు నిరీక్షణలు చేస్తున్నా .. ప్రభుత్వం నుంచి వెలువడిన ప్రకటనతో ఆశలు అడియాసలుగానే మిగిలాయని పలువురు రైతులు వాపోతున్నారు. అతను దాటి సీజన్ గడిచిపోతున్న నేటికీ రైతుబంధు నిధులను విడుదల చేయకుండా జరుగుతున్న జాప్య పట్ల  రైతుల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతుంది. ఇప్పటి వరకు జిల్లాలో 17 మండలాలపరిధిలోని 421 గ్రామపంచాయతీల పరిధిలో గల సుమారుగా 2,71,590 మంది రైతులకు గాను సుమారుగా 3090కోట్ల నిధులను రైతుబంధు పథకం కింద రైతుల ఖాతాలో జమ అయ్యాయి. నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తామన్న రైతు భరోసా అమలు చేయకుండా చల్లగా పెంచుతామన్న నిధులను తగ్గిస్తూ మరో 20 రోజుల తర్వాత ఎకరాకు సంవత్సరానికి 12 వేల చొప్పున ఇవ్వడం జరుగుతుందనిరాష్ట్రముఖ్యమంత్రి ప్రకటన చేయడంతో  వ్యవసాయ రైతాంగ కుటుంబాలు తీవ్ర నిరుత్సాహానికి గురువుతున్నారు. 2018 19 వానాకాలం పంట కాలంలో జిల్లాలో 2018 19 యాసంగి పంట కాలంలో రూ.198.87 కోట్లు, 201920 వానాకాలం పంట కాలంలో రూ.216.93 కోట్లు, 2019 20 యాసంగి పంట కాలంలో రూ.153.88 కోట్లు, 202021 వానాకాలం పంట కాలంలో 285.45 కోట్లు, 202021 యాసంగి పంట కాలంలో 289.17 కోట్లు, 202122 వానాకాలం పంట కాలంలో రూ.287.88కోట్లు, 202122 యాసంగి పంట కాలంలో రూ.291.97 కోట్లు, 2022 23 వానాకాలం పంట కాలంలో 293.39కోట్లు, 2022 23 యాసంగిపంట కాలంలో రూ.287.50కోట్లు, 2023  2024 వానాకాలం పంట కాలం లో 294.41కోట్ల నిధులను రైతు బంధు నిధుల కింద రైతుల ఖాతాలో సంబంధిత రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది.అలాగే 202324 యాసంగి పంట కాలంలో  రూ.293.60 కోట్లు రైతుల ఖాతాల్లో అధికారులు జమ చేశారు. గత సంవత్సరం యాసంగి పంట కాలంలో జిల్లాలో2,48,536 మంది రైతులకు, వానాకాలం పంట కాలంలో 2,44,952 మంది రైతుల ఖాతాలో రైతు బంధు నిధులు జమ చేసినట్లు అధికారుల గణాంకాలువెల్లడిస్తున్నాయి. గత ప్రభుత్వంలో సీజన్ కు ముందే రైతుల దరికి రైతుబంధు నిధుల రూపంలో పెట్టుబడి సహాయం అందితే గత ఏడాది కాలంగా రైతు భరోసాపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన విధి విధానాలు వెలువడక పోవడంతో కొంతగందరగోళం చోటుచేసుకుంది. ఇప్పటికైనా రైతు భరోసా పై ఇస్తామన్న నిధుల పెంపుపై తగ్గింపు నిర్ణయం తీసుకోవడంతో రైతు కుటుంబాలనుంచి వెలబడుతున్న వ్యతిరేకతను తగ్గించే ప్రయత్నం చేయడంతో పాటు సకాలంలో రైతులకు పెట్టుబడి సాయం అందిన ఏ మేరకు చొరవ తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# బహుముఖ ప్రతికు కేంద్రాలుగా గురుకులాలను తీర్చిదిద్దండి:

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

*బీబీనగర్ జనవరి 5, ప్రభాతవార్త:*

బహుముఖ ప్రతిభకు కేంద్రాలుగా గురుకులాలను తీర్చిదిద్దాలని, ప్రభుత్వ విద్యా సంస్థల పట్ల ప్రజలలో విశ్వాసం పెంచాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న మెనూ, కాస్మటిక్ చార్జీల వివరాలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి మార్కర్ మాట్లాడుతూ బిడ్డల భవిష్యత్తు తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు అని రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే మన బిడ్డలు బాగుండాలని వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని తెలిపారు. డైట్ చార్జీలు పెంచక ముందు పెంచిన తర్వాత మెనులో వచ్చిన మార్పులు నాణ్యత పాటిస్తున్నారా లేదా శుభ్రత ఎలా ఉంది అన్ని విశేషాలు అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ తరగతి గదులను స్వయంగా తిరిగి పరిశీలించారు. విద్యార్థినిలకు అందుతున్న వైద్య సహాయం వారి ఆరోగ్య వివరాలకు సంబంధించిన రిజిస్టర్ ను పరిశీలించారు. బోధన బోధనేతర సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థుల డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందితేనే వారు శారీరకంగా మానసికంగా బలంగా ఎదుగుతారని అన్నారు. ఎదిగే సమయంలో కావలసిన పోషకాలు అందిస్తేనే మెదడు చురుకుగా పనిచేసి టీచర్లు బోధించే పాటలను పూర్తిస్థాయిలో అర్థం చేసుకుంటారని వివరించారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచినట్లు తెలిపారు. పెంచిన చార్జీల మేరకు హాస్టల్లో మెనూ అందిస్తున్నారా లేదా అనే విషయాలను నెలలో ఒకసారి హాస్టల్లో పర్యటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు యావత్ క్యాబినెట్ నిర్ణయించిందని తెలిపారు. అందులో భాగంగా తాను బీబీనగర్ హాస్టల్ సందర్శించినట్లు తెలిపారు. క్యాబినెట్ సహచరులు మొదలు ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు తరచూ రెసిడెన్షియల్ పాఠశాలలు సంక్షేమ వసతి గృహాలను సందర్శించి అందుతున్న సౌకర్యాలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు





# భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన సిపి

*భువనగిరి,జనవరి 5 ప్రభాతవార్త :*

రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు, సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు ఐఎస్ ఆదివారం భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్



పరిధిలో శాంతి భద్రతల పరి రక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

# విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను బోధించాలి: ఈటెల రాజేందర్

*బీబీనగర్ జనవరి 5, ప్రభాతవార్త :*

విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని బిజెపి రాష్ట్ర నాయకులు మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు.ఆదివారం బీబీనగర్ మండల కేంద్రంలోని కిడ్స్ కింగ్ డమ్ గ్రామర్ హై స్కూల్ ఆధ్వర్యంలో పిఆర్జి గార్డెన్స్ లో నిర్వహించిన పాఠశాల గ్రేట్ అల్యూమిని రీ యూనియన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తు దేశ భవిష్యత్తు అని వారు అన్నారు గ్రామాల్లో ఆరోగ్య సమ్మేళనాలు పేరుతో సామాజిక అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పాఠశాల ఆధ్వర్యంలో చేపట్టిన ఆరోగ్య సమ్మేళనాలు చేపట్టడం అభినందనీయమని వారు అన్నారు. కష్టం వెనుక సుఖం బాధ తరువాతే ఆనందం సహనంతోనే విజయం చేకూరుతాయని అన్నారు అత్యంత వెనుకబడిన స్థాయి నుంచి అత్యుత్తమ స్థాయికి ఎదిగినప్పుడే జీవితానికి సార్ధకత అని ఉద్బోధించారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ  విద్యార్థులు చదువుతోపాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా పాలుపంచుకోవాలని సూచించారు. ప్రవేట్ పాఠశాలలు కేవలం చదువు అంటూ కేవలం మార్కుల కోసమే విద్యను బోధిస్తున్నారని, మార్కులు ర్యాంకులు వస్తుండొచ్చు కానీ పిల్లల్లో సంతృప్తి ఉండదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని అన్నారు. ప్రకృతి వైద్య నిపుణులు కే .వై. రామ చంద్రారావు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ తన ప్రసంగాన్ని కొనసా గించారు. ఆటపాటలతో హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో నేచర్ కేర్ స్పెష లిస్ట్ డాక్టర్ కే వై పద్మ,డిఆర్డిఓ రిటైర్డ్ సైంటిస్ట్ రాజేందర్ రెడ్డి,అసిస్టెంట్ ప్రొఫెసర్ చికాగో జయ సింహ,కే హనుమంత రెడ్డి,డాక్టర్ పలని గుప్తారెడ్డి,కె రమేష్,రిటైర్డ్ సైంటిస్ట్ రాజేందర్ రెడ్డి,టిపిటిఈ మాజీ అధ్యక్షులు రఘునందన్,కిడ్స్ కింగ్ డమ్ కరస్పాండెంట్ కెవి మధుసూదన్ రెడ్డి,అచ్చయ్య గౌడ్,శ్రీనివాస్ రెడ్డిలతోపాటు మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్,మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి,వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మాజీ జెడ్పిటిసి సంధి గారి బసవయ్య, నాయకులు పంజాల పెంటయ్య గౌడ్, బద్దం వాసుదేవ రెడ్డి,దండెం



ప్రభాకర్, బొండ ప్రవీణ్,బుర్రి బాలచందర్ గౌడ్ నారగోని మహేష్ గౌడ్ పాఠశాల ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో

పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో

అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

సూర్యాపేట జిల్లా : సూర్యాపేట, సూర్యాపేట టౌన్,

సూర్యాపేట రూరల్,

అనంతగిరి, పెన్‌పహాడ్, అర్వపల్లి, ఆత్మకూర్(ఎస్)

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం

రీజినల్ మేనేజర్

సెల్ : 8008003364